

2లో

ప్రయాణికుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: మంత్రి పొన్నం

Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 312 పేజీలు : 08, వెల రూ. 4 రూ/ మంగళవారం 09- 06 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,

## నెతన్యాహుకు వేరే ఛాన్స్ లేదు..

- ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయన్న ట్రంప్
- ఒప్పందానికి నెతన్యాహు అంగీకరించాల్సిందేనన్న అమెరికా అధ్యక్షుడు
- ఒప్పందం చేసుకోకపోతే ఇరాన్‌పై దాడులు ఉంటాయని హెచ్చరిక



ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ తరుణంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో చర్చలు ముగించాలనే మిగతా 2లో

## 'వాస్తవంలో బతకండి మిస్టర్ ట్రంప్'.. నీళ్లు చల్లిన టెహ్రాన్!

- వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరిన వేళ, ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది.
- ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీతో భవిష్యత్తులో సమావేశం కావచ్చంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనను ఇరాన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.



టెహ్రాన్: వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరిన వేళ, ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీతో భవిష్యత్తులో సమావేశం కావచ్చంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనను ఇరాన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. మిగతా 2లో

## భారత్‌పై ఆంక్షలు విధిస్తే బూమరాంగే!

- అలాంటి హెచ్చరికలు పనిచేయవు
- ఆంక్షల బెదిరింపులతో భారత్‌ను లొంగదీసుకోలేరు
- తేల్చిచెప్పిన రష్యా అధినేత పుతిన్



నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్న భారతదేశంపై ఆంక్షలు విధించాలన్న ఆలోచన ఎవరికైనా ఉంటే వెంటనే మానుకోవాలని రష్యా అధినేత పుతిన్ హితవు పలికారు. మిగతా 2లో

## పేదలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యం



2లో

- కదిరి పట్టణం, కదిరి రూరల్ మండలాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధానమంత్రి విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరారు.
- దేశ అభివృద్ధి, జాతీయవాద భావజాలం, పేదలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని పేర్కొన్నారు.

కదిరి పట్టణం, కదిరి రూరల్ మండలాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధానమంత్రి విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మిగతా 2లో


## పరీక్షలంటే తెలియని వారు కూడా
# బురద జల్లుతున్నారు

- గోదావరి జిల్లాలకు పెద్దపీట
- గొడ్డలి పార్టీకి రాజకీయాలు చేసే అర్హత లేదు
- రెండేళ్ల పాలన.. అభివృద్ధి, సంక్షేమం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములు కాజేసే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- భద్రతా ఫీచర్లతో రాజముద్ర వేసి కొత్త పాస్‌బుక్కులు ఇస్తున్నామని వెల్లడి
- రికార్డులు ఫోర్జరీ చేసిన ఎమ్మెల్యేపై వైసీపీ ఎందుకు చర్యలు తీసుకోలేదు అంటూ ప్రశ్న
- గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత లేదంటూ ఫైర్
- ఆక్వా రైతులకు అండగా ఉంటాం.. కేంద్రంతో మాట్లాడుతున్నామని భరోసా
- ప్రమాదంలో పలువురు కార్మికులు చనిపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు.
- ప్రస్తుత పరిస్థితి, సహాయక చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించిన అధికారులు.
- అన్ని శాఖల సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశం.
- పరీక్షలు అంటే ఏమిటో, రిజర్వేషన్లు అంటే ఏమిటో తెలియని వ్యక్తులు డీఎస్సీ నియామకాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్లో ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి..!**

**ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.**

**పశ్చిమగోదావరి జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం**



పరీక్షలు అంటే ఏమిటో, రిజర్వేషన్లు అంటే ఏమిటో తెలియని వ్యక్తులు డీఎస్సీ నియామకాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం సిద్ధాంతంలో నిర్వహించిన 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మిగతా 2లో

## కానిస్టేబుల్ కుమారుడివా.. మరి ఎందుకు పట్టించుకోవడంలేదు



- పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి కాదు ఉప్మా మంత్రి'
- చంద్రబాబు పాలనపై మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు గుప్పించారు.
- బాబు పాలనలో అరాచకం రాజ్యమేలుతుందన్న ఆయన.. పోలీసులతో కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా చాకిరి చేయించుకుంటుందని అన్నారు.

చంద్రబాబు పాలనపై మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు గుప్పించారు. బాబు పాలనలో అరాచకం రాజ్యమేలుతుందన్న ఆయన.. పోలీసులతో కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా చాకిరి చేయించుకుంటుందని అన్నారు. పోలీసులకు అన్యాయం జరుగుతుంటే కానిస్టేబుల్ కుమారుడు మిగతా 2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన
# ఘోర ప్రమాదం అత్యంత విషాదకరం

**బీహార్‌లో నెల్లూరు యాత్రికుల బస్సు ప్రమాదం బాధాకరం: వైయస్ జగన్**

- విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
- స్టీల్ మెల్టింగ్ షాప్-2 (ఎస్ఎంఎస్-2)లో హాట్ మెటల్ బకెట్లు కూలిపోవడంతో లిక్విడ్ స్టీల్ కార్మికులపై పడటం వల్ల పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.స్టీల్ మెల్టింగ్ షాప్-2 (ఎస్ఎంఎస్-2)లో హాట్ మెటల్ బకెట్లు మిగతా 2లో

## సిఎం విజయ్‌తో చెస్ ఆడిన ప్రజ్ఞానంద..



ప్రతిష్టాత్మక నార్వే చెస్ టోర్నీలో భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. విన్సెంట్ కీమర్(జర్మనీ)పై అతడు గెలుపొంది

నార్వే చెస్ టోర్నీ టైటిల్ విజేతగా నిలిచిన తొలి భారతీయుడిగా ప్రజ్ఞానంద రికార్డు సృష్టించాడు.

చెన్నై: ప్రతిష్టాత్మక నార్వే చెస్ టోర్నీలో భారత యువ గ్రాండ్‌మాస్టర్ మిగతా 2లో

## సిగరెట్ తాగడం ఎంత హానికరమో..
# సమాజానికి వైసీపీ అంతకంటే హానికరం

**గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్.. జగన్ అండ్ కోకి పయ్యావుల స్ట్రాంగ్ వార్నింగ్**

- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- మన ప్రత్యర్థి ప్రజాస్వామ్యవాది కాదని.. అధికారం కోసం ఎన్ని అడ్డదార్లయినా తొక్కేందుకు సిద్ధపడతారని ఎద్దేవా చేశారు.



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రత్యర్థి ప్రజాస్వామ్యవాది కాదని.. అధికారం కోసం ఎన్ని అడ్డదార్లయినా తొక్కేందుకు సిద్ధపడతారని ఎద్దేవా చేశారు. ఈరోజు(సోమవారం) నంద్యాల జిల్లాలో మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించి, మిగతా 2లో

## స్వచ్ఛమైన గోదావరి జలాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలి



- పీసీబీ అధికారులపై పవన్ కల్యాణ్ సీరియస్.. చర్యలకు ఆదేశం
- గోదావరి నదిని అత్యంత పవిత్రంగా భావించే కోట్ల మంది భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, నదీ పరివాహక ప్రాంతాల పరిశుభ్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.
- రాబోయే గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు మిగతా 2లో


## ఉత్తరాంధ్రలో ఆర్ఈఈ
# రిఫైనింగ్ హబ్

- రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ మినరల్స్ సంస్థ గిరెడ్మెట్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ మాస్కోలో సమావేశమయ్యారు.
- భారతదేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు గిరెడ్మెట్ వంటి సంస్థలతో సాంకేతిక భాగస్వామ్యం భవిష్యత్తులో విలువైన అవకాశాలను తెరుస్తుందన్నారు.
- విశాఖపట్నం విశ్రాంత ఆర్చ్‌బిషప్ మోస్ట్ రెవ. డాక్టర్ ప్రకాశ్ మల్లవరపుమృతిపై.. ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు.
- డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు తుదిశ్వాస విడవడం ఎంతో బాధాకరమని లోకేశ్ పేర్కొన్నారు.
- విద్యావంతుడిగా, ఆధ్యాత్మికవేత్తగా ఆయన తన జీవితాన్ని క్రైస్తవ సమాజ సేవకు అంకితం చేశారని కొనియాడారు.

**విశ్రాంత ఆర్చ్‌బిషప్ డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు మృతి.. నారా లోకేశ్ సంతాపం**


**మాస్కో కేంద్రంగా గిరెడ్మెట్**

**మాస్కో అణుశక్తి మ్యూజియం సందర్శన**



రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ మినరల్స్ సంస్థ గిరెడ్మెట్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ మాస్కోలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు గిరెడ్మెట్ వంటి సంస్థలతో సాంకేతిక భాగస్వామ్యం భవిష్యత్తులో విలువైన అవకాశాలను తెరుస్తుందన్నారు. మిగతా 2లో

## మాజీ సైనికోద్యోగుల సేవలను పార్టీ బలోపేతానికి వినియోగించుకుంటాం



- వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మాజీ సైనికోద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
- రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన మాజీ సైనికోద్యోగులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మాజీ సైనికోద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాజీ సైనికులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన మాజీ సైనికోద్యోగులు మిగతా 2లో

## నెతన్యాహుకు వేరే ఛాన్స్ లేదు..

తన నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. ఈ శాంతి ప్రక్రియలో తనదే తుది నిర్ణయమని ట్రంప్ స్పష్టం చేశారు. "ఇక్కడ అన్ని నిర్ణయాలు నేనే తీసుకుంటాను. నెతన్యాహు కాదు. భవిష్యత్తులో అమెరికా-ఇరాన్ మధ్య కుదిరే ఒప్పందాన్ని ఆయన అంగీకరించి తీరాల్సిందే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ సరిహద్దులను లక్ష్యంగా చేసుకుని ఆదివారం రాత్రి ఇరాన్ భారీగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన విషయం తెలిసిందే. అంతకుముందు లెబనాన్ కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ ఇజ్రాయెల్ దళాలు బీరుట్ శివార్లలో దాడులు చేశాయి. దీనికి ప్రతికారంగానే ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. అయితే ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించింది. ఇరాన్‌పై ఎదురుదాడి చేయొద్దని నెతన్యాహును ట్రంప్ కోరనున్నట్లు సమాచారం. ఇలాంటి సైనిక చర్యల వల్ల ప్రస్తుతం జరుగుతున్న దౌత్యపరమైన చర్చలు దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌ను ఉద్దేశించి ట్రంప్ మాట్లాడుతూ.."మీరు క్షిపణులు ప్రయోగించారు. ఇక చాలు. ఇప్పుడైనా చర్చలకు వచ్చి ఒప్పందం చేసుకోండి" అని పిలుపునిచ్చారు.

### 'వాస్తవంలో బతకండి మిస్టర్ ట్రంప్'.. నీళ్లు చల్లిన టెహ్రాన్!

ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి భేటీ ఆశించడం ముమ్మాటికీ అవాస్తవికమని, అమెరికా అధ్యక్షుడు ఇకనైనా 'వాస్తవంలో బతకడం' అలవాటు చేసుకోవాలని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు ముందుకు సాగితే, ఇరాన్ అగ్ర నాయకత్వంతో నేరుగా చర్చలు జరపవచ్చని డోనాల్డ్ ట్రంప్ ఇటీవల ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాంతీయ భద్రత, ఇరాన్ అణు కార్యక్రమంపై విస్తృత ఒప్పందాన్ని కుదుర్చుకునే వ్యూహంలో భాగంగా, మొజ్తబా ఖమేనీతో చారిత్రాత్మక భేటీకి తాను సిద్ధమంటూ సంకేతాలు ఇచ్చారు. అయితే, ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని లెబనాన్ ఛానల్ 'అల్ మయాదీన్' ఇంటర్వ్యూలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కొట్టిపారేశారు. 2026 మార్చిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన సైనిక దాడుల్లో అప్పటి ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించారు. ఆ తర్వాత ఆయన కుమారుడైన మొజ్తబా ఖమేనీ ఇరాన్ అత్యున్నత రాజకీయ, మతపరమైన పదవిని చేపట్టారు. బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆయన ప్రజల్లో ఎక్కువగా కనిపించకపోయినప్పటికీ, ఇరాన్ అంతర్గత, విదేశాంగ విధానాలను శాసించడంలో ఆయనే కీలక పాత్ర పోషిస్తున్నారని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## భారత్‌పై ఆంక్షలు విధిస్తే బూమరాంగే!

ఆంక్షల బెదిరింపుల ద్వారా భారత సార్వభౌమతాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే తక్షణమే పెద్ద ఎదురుదెబ్బ(బూమరాంగ్) తగులుతుందని తేల్చిచెప్పారు. సెంటర్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో పుతిన్ ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఎల్లప్పుడూ ఒక సార్వభౌమ దేశంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఆంక్షల బెదిరింపులతో భారత్‌ను లొంగదీసుకోలేరని పరోక్షంగా తేల్చిచెప్పారు. ప్రధాని మోదీతో తాను చాలాకాలంగా సన్నిహితంగా చర్చలు జరుపుతున్నానని తెలిపారు. అమెరికాలోకి ప్రవేశించకుండా మోదీపై గతంలో నిషేధం విధించారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని మోదీ ఎప్పటికీ మర్చిపోలేరన్న సంగతి తనకు తెలుసని అన్నారు. మోదీ ఇప్పుడు ప్రధానమంత్రి అయ్యారు కాబట్టి ఆయనపై అన్ని ఆంక్షలను తొలగించారని పేర్కొన్నారు. తనకు తెలిసినంతవరకు అమెరికా, భారత్‌ల మధ్య సంబంధాలు విజయవంతంగా అభివృద్ధి చెందుతున్నాయని వెల్లడించారు.

### పేదలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యం

మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన చేరిక కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లికి చెందిన వెంకట నారాయణరెడ్డి, కదిరి పట్టణానికి చెందిన వెంకటరెడ్డి, కుటాగుళ్లకు చెందిన మహిళా నేత నాగేశ్వరి, ప్రముఖ వైద్యులు జ్ఞానేశ్వర్‌తో పాటు మైనారిటీ వర్గానికి చెందిన పలువురు నాయకులు తమ అనుచరులతో కలిసి దాదాపు 300 మంది బీజేపీ కండువాలు ధరించి అధికారికంగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, జాతీయవాద భావజాలం, పేదలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం పార్టీపై రోజురోజుకూ పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని , "సబ్కా సాథ్ - సబ్కా వికాస్ - సబ్కా విశ్వాస్" నినాదంతో కదిరిలో బీజేపీ బలపడుతున్నదని ఈ భారీ చేరికలు మరోసారి స్పష్టం చేశాయని అన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు రొద్దం ఉత్తమ్ రెడ్డి, బూదిలి సుదర్శన్, డి.ఎల్. ఆంజనేయులు, మేకల నాగార్జున, యువ మోర్చా నాయకులు ప్రతాప్, మైనారిటీ నాయకులు ఇంతియాజ్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మైనుద్దీన్, రామచంద్రరెడ్డి, ఎర్రంశెట్టి రమేష్ బాబు, విడగొట్టు శ్రీనివాసులు, కుటాగుళ్ల సూర్యశేఖర్ రెడ్డి, నందిశెట్టి బాబు, తెలపాటి రవీందర్ నాయుడు, తిమ్మరాజు జనార్ధన్, మంజునాథ్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కానిస్టేబుల్ కుమారుడివా.. మరి ఎందుకు పట్టించుకోవడంలేదు

పవన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. సోమవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నాని మీడియాతో మాట్లాడారు. 'ప్రభుత్వ విభాగంలో అన్నీ శాఖల్లో మోసం చేసినట్లుగా కానిస్టేబుళ్లను మోసం చేస్తున్నారు. కానిస్టేబుళ్లకు ఇచ్చే సరండర్ లీవల్‌ను వన్ బై టూ చేశారు. కానిస్టేబుళ్లకు ఇవ్వాల్సిన ఆరు సరండర్ లీవ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. పోలీసులకు టీఏలు కూడా ఇవ్వడం లేదు. లా అండ్ ఆర్డర్ పని చేసే ఒక్కో పోలీస్‌కు రూ.70వేలకు పైగా బాకీ ఉన్నారు. మందు తాగమని చంద్రబాబే చెబుతారు. తర్వాత డ్రండ్ అండ్ డ్రైవ్‌లు పెడతారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పేరు చెబితే పోలీసులకు నిద్ర పట్టడం లేదు. ప్రతి పీఎస్ పరిధిలో రోజుకు ఐదు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెట్టాలని టార్గెట్ పెట్టారు. చంద్రబాబు మాటలను నమ్మి పోలీసులు వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలను కొట్టారు. పోలీసులకు వర్క్ ఫ్రమ్ హోం దేవుడెరుగు, వడగాల్పుల్లో అల్లాడి పోతున్నారు. జీవో 329 ఎందుకు అమలు కావడంలేదో చంద్రబాబు చెప్పాలి. ఏపీఎస్పీలో పదేళ్లు సర్వీస్ నిండినవారిని ఏఆర్‌కు ఎందుకు పంపడం లేదు?. ఏపీఎస్పీలో వెట్టి చాకిరి చేస్తూ రిటైర్ అవుతున్నారు. పోలీసుల పట్ల కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోంది. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి కాదు ఉప్మా మంత్రి. పోలీసులకు అన్యాయం జరుగుతుంటే కానిస్టేబుల్ కుమారుడు పవన్ ఎక్కడున్నారు. ఓట్లు అడుకునేటప్పుడు కానిస్టేబుల్ కుమారుడు ఇప్పుడు ఎందుకు మాట్లాడరు?. హోం మంత్రి అనిత హోం శాఖ గురించి తప్పితే అన్నీ మాట్లాడుతారు. వైఎస్ జగన్‌ను తిట్టడానికి మాత్రమే మంత్రి అనితను వాడుకుంటున్నారు'అని ధ్వజమెత్తారు.

## స్వచ్ఛమైన గోదావరి జలాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలి

గోదావరి నదిని అత్యంత పవిత్రంగా భావించే కోట్ల మంది భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, నదీ పరివాహక ప్రాంతాల పరిశుభ్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాబోయే గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నదిని స్వచ్ఛంగా ఉంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. నదీ జలాల కాలుష్య నియంత్రణపై పవన్ కల్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవిత్రమైన గోదావరి నదిలోకి మురుగునీరు, పరిశ్రమల వ్యర్థాలు కలవకుండా చూడటంలో అధికారులు విఫలమవడంపై ఆయన మండిపడ్డారు. పర్యావరణ పరిరక్షణ, నది స్వచ్ఛత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని అధికారులను పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పర్యావరణ నియమాలను బేఖాతరు చేస్తూ, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పీసీబీ) అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. నదిని కాలుష్య రహితంగా మార్చేందుకు తక్షణమే క్షేత్రస్థాయిలో కఠినమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పుష్కరాల నాటికి భక్తులకు స్వచ్ఛమైన గోదావరి జలాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు..

### మాజీ సైనికోద్యోగుల సేవలను పార్టీ బలోపేతానికి వినియోగించుకుంటాం

సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశానికి సేవ చేసిన సైనికులు ఇప్పుడు సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. మాజీ సైనికోద్యోగుల అనుభవం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను సమాజాభివృద్ధి కోసం వినియోగించాలనే ఉద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాజకీయాలను ప్రజల సంక్షేమం, అభ్యుదయానికి సాధనంగా మాత్రమే భావించే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలు అంటే అధికార రాజకీయాలు కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే జగన్ గారి లక్ష్యమని అన్నారు.

### ప్రయాణికుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: మంత్రి పొన్నం

ప్రయాణికుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో రవాణా శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. అలాగే పన్నులు చెల్లించని వాహనాలకు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే వాహనాల సీజ్‌కు ఆదేశాలు ఇస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా 10 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర స్థాయిలో రెండు స్పెషల్ స్క్వాడ్‌ల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. స్కూల్ బస్సులు, మినీ వ్యాన్‌లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాల్సిందేనని తెలిపారు. సామర్థ్యానికి మించి విద్యార్థులను రవాణా చేస్తే.. అలాంటి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు

నిరుద్యోగులను దగా చేశారని, తాము అధికారంలోకి వచ్చాక దాదాపు 16 వేల టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఏం చెప్పాలో తెలియక నేరాలు చేసి, ఎదుటివారిపై దుష్ప్రచారం చేయడమే 'గొడ్డలి పార్టీ' పనిగా పెట్టుకుందని విమర్శించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకురారని, కోడికత్తి డ్రామాలు ఆడేవాళ్లకు వరికోతలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు.

భూ రికార్డుల ప్రక్షాళన.. రాజముద్రతో పాస్‌పుస్తకాలు

భూ వివాదాలకు తావులేని గోదావరి జిల్లాల్లో గత పాలకులు చిచ్చుపెట్టి రికార్డులు తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి ప్రజల భూములను కాజేయాలని చూశారని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. "మేం అధికారంలోకి రాగానే ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసి భూ యాజమాన్య హక్కుల్ని కాపాడాం. భూమి మీది, కానీ ఫొటోలు వారివి ముద్రించుకున్నారు. పొలం సరిహద్దు రాళ్లపై కూడా వారి బొమ్మలు వేసుకున్నారు" అని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి పటిష్టమైన చర్యలతో, కరెన్సీ నోట్ల తరహా భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 26.46 లక్షల పాస్‌పుస్తకాలు జారీ చేశామని, నిర్దేశిత గడువులోగా మొత్తం 90 లక్షల పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తెచ్చి, 1.37 లక్షల ఎకరాల సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ నుంచి తప్పించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని చంద్రబాబు తెలిపారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మూడు ప్రాంతాల్లో సభలు పెడుతున్నామన్నారు. "అభివృద్ధిని తిరిగి ట్రాక్‌లో పెట్టాం. అందుకే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు మేలు చేస్తున్నాం. సూపర్ సిక్స్‌లో చెప్పిన వాటికంటే అదనంగానే ఇచ్చాం" అని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం వాటాతో కలిపి రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని చెప్పారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా ఉన్న గోదావరి జిల్లాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు పడిన ఇబ్బందులను గుర్తుచేస్తూ, తాము 24 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని, ఫీడ్ ధరల పెరుగుదల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. తెలంగాణలో ఎమ్మార్వో, జేసీ సంతకాలు ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల భూకుంభకోణానికి పాల్పడిన వినుకొండ మాజీ ఎమ్మెల్యేను వైసీపీ అధ్యక్షుడు ఎందుకు సస్పెండ్ చేయలేదని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా కల్తీ చేసి అపవిత్రం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత 'గొడ్డలి పార్టీ'కి లేదని, వారు రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే గంజాయి బ్యాచ్‌లను, గొడ్డలి పార్టీ వ్యక్తులను ప్రజలు దూరంగా పెట్టాలని పిలుపునిచ్చారుఅంటూ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ నది ప్రక్షాళన, రీజనల్ రింగ్ రోడ్డు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కాళ్లల్లో కట్టెలు పెట్టి ఆపుతున్నారని ఆయన ఆరోపించారు. "రీజనల్ రింగ్ రోడ్డు అనుమతుల కోసం నేను యాభై సార్లు ఢిల్లీకి వెళ్లాను, ప్రధానిని కలిశాను. దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కిషన్ రెడ్డికి లేదా హైదరాబాద్ ప్రజలు ఆయనకు ఓట్లు వేయలేదా" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అన్ని అనుమతులు వచ్చాక మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని, మూసీ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, మిగిలిన 25 లక్షల టన్నులను కేంద్రంతో కొనిపించే బాధ్యత కిషన్ రెడ్డికి లేదా అని నిలదీశారు. బీజేపీలో ఉంటూనే చీకట్లో ఇతరులతో కిషన్ రెడ్డి సహకారం తీసుకుంటున్నారని, గతంలో కుమ్మక్కు రాజకీయాలు చేసినందుకే ప్రజలు ఓడించారని గుర్తుచేశారు. అభివృద్ధి విషయంలో తాను రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని సీఎం స్పష్టం చేశారు. "నిజంగా నేను రాజకీయం చేస్తే, బీఆర్ఎస్ నేత బండారు లక్ష్మారెడ్డి తండ్రిగారైన బండారు రాజిరెడ్డి పేరును ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు పెట్టేవాడిని కాదు. ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తించాం" అని తెలిపారు. అభివృద్ధి కోసం కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతామని, కానీ ఆయన సహకరించడం లేదని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం వల్లే తాను ఈరోజు ముఖ్యమంత్రిగా ఉన్నానని, కొడంగల్‌లో ఓడిపోయిన తనను ఇక్కడి ప్రజలే ఆశీర్వదించి గెలిపించారని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. మల్కాజిగిరిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని, అందులో భాగంగానే పరిపాలన సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. మూసీ ప్రక్షాళన రెండో దశను నాగోల్ నుంచి గౌరెల్లి వరకు చేపడతామని, వంద రోజుల్లో కార్యాచరణ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలు చేద్దామని, ఇప్పుడు నగరాభివృద్ధికి అందరూ కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మెజార్టీ ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై సీఎం రేవంత్ రెడ్డి గుర్రుగా ఉన్నట్టు తెలిసింది. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కంటే, సొంత ప్రయోజనాల కోసమే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారని అభిప్రాయంలో ఆయన ఉన్నట్టు సమాచారం. తన వద్దకు వచ్చిన ప్రతీసారి ఏదో ఒక పైరవీ పేపరు ఇవ్వడం ఎమ్మెల్యేలకు పరిపాటిగా మారిందంటూ ఆయన కొందరు సన్నిహితుల వద్ద అసహనం వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. రాజకీయాల్లో రాణించాలని తపన కంటే, అవకాశం ఉన్నప్పుడే వెనుకేసుకోవాలని తాపత్రయం మెజార్టీ ఎమ్మెల్యేల్లో ఉందని ఆయన కామెంట్ చేసినట్టు సమాచారం. సహజంగా ఎమ్మెల్యేలు సీఎంను కలిసినప్పుడు తమ నియోజకవర్గంలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తారు. అందుకు సంబంధించిన వినతిపత్రాలు, ప్రపోజల్స్‌ను ఆయనకు ఇస్తుంటారు. కానీ కాంగ్రెస్ లోని మెజార్టీ ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోని సమస్యల గురించి అసలు ప్రస్తావించటం లేదని తెలిసింది.

## ఉత్తరాంధ్రలో ఆర్-ఈ-ఈ రిఫైనింగ్ హబ్

విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఉన్న భారీ ఖనిజ వనరుల ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ అండ్ రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. భారత్‌లో విస్తరిస్తున్న ఈవీ, పవన విద్యుత్ మార్కెట్లకు సరఫరా చేయడానికి నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం వహించాలన్నారు. భారతీయ టెక్ కారిడార్‌లో సిద్ధంగా ఉన్న ప్లగ్-అండ్-ప్లే ప్రయోగశాలల మద్దతుతో మెటలర్జీ అల్ట్?ట్రా-ప్యూర్ సెమీకండక్టర్ అండ్ ఎలక్ట్?ట్రానిక్ మెటీరియల్స్ ల్యాబ్ సహస్థాపనకు చొరవ చూపాలని కోరారు. పారిశ్రామిక వ్యర్థాలు, మైనింగ్ టెయిలింగ్స్ నుంచి వ్యూహాత్మక అరుదైన లోహాలను వెలికితీయడానికి, తగిన సాంకేతికతలను అమలు చేయడంలో భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. 1931లో స్థాపించిన గిరిడ్మెట్ సంస్థ మాస్కో కేంద్రంగా పనిచేస్తుంది. ప్రభుత్వ అణుశక్తి కార్పొరేషన్ 'రోసాటామ్' శాస్త్ర, సాంకేతిక వ్యవస్థలో కీలక పరిశోధన-డిజైన్ సంస్థగా కొనసాగుతోంది. రేర్ ఎర్త్ మూలకాలు, కీలక లోహాలు, సెమీ కండక్టర్ పదార్థాలు, అధిక శుద్ధి రసాయనాల రంగాల్లో ఈ సంస్థకు ప్రత్యేక నైపుణ్యముంది. గిరెడ్మెట్ సంస్థ జాతీయ సాంకేతిక స్వావలంబనను బలోపేతం చేసే కేంద్రంగా పనిచేయడంతో పాటు అంతర్జాతీయ సహకారాల ద్వారా కూడా తన ప్రభావాన్ని విస్తరించుకుంటోంది. మాస్కోలోని ప్రత్యేక ప్రయోగశాలలు, పైలట్ స్థాయి పరీక్షా సౌకర్యాలు, డిజైన్ కేంద్రాలు రోసాటామ్ విస్తృత పారిశ్రామిక నెట్‌వర్క్‌తో అనుసంధానమై పనిచేయడం వల్ల ఈ సంస్థ పరిశోధనతో పాటు పారిశ్రామిక అమలు సామర్థ్యం కలిగి ఉంది. ముఖ్యంగా కీలక ఖనిజాలు, బ్యాటరీ రీసైక్లింగ్, రేర్ ఎర్త్ ప్రాసెసింగ్, అధునాతన పదార్థాల అభివృద్ధి రంగాల్లో భారతదేశంతో భాగస్వామ్య అవకాశాలు పెరుగుతున్నాయి. మాస్కోలో 25 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 7 అంతస్తుల్లో ఉండే అతిపెద్ద అణుశక్తి మ్యూజియంను మంత్రి లోకేశ్ సందర్శించారు. సోవియట్ అణు ప్రాజెక్టు ప్రారంభ దశల నుంచి ఆధునిక అణుశక్తి రంగ అభివృద్ధి, భవిష్యత్తు శాస్త్రీయ అవకాశాల వరకు విస్తరించిన ప్రదర్శనలు ఈ మ్యూజియంలో ప్రత్యేకం. మ్యూజియంలో ఇంటరాక్టివ్ ప్రదర్శనలు, శాస్త్ర ప్రయోగశాలలు, గైడెడ్ టూర్లు ఉండటం వల్ల ఇది ప్రజలకు విజ్ఞానపరమైన అనుభవాన్ని అందిస్తోంది. 2023 నవంబరులో ప్రారంభమైన ఈ మ్యూజియం ఇప్పటికే విశేష ప్రజాదరణ పొందింది. విజ్ఞానం, చరిత్ర, సాంకేతికత సమన్వయ వేదికగా నిలుస్తోన్న ఈ మ్యూజియాన్ని 80 దేశాలకు చెందిన 35 లక్షల మందికి పైగా సందర్శించినట్లు నిర్వాహకులు లోకేశ్‌కు వివరించారు. ఒకేసారి 2100 మంది వరకు సందర్శకులను ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యం ఈ కేంద్రానికి ఉంది. మాస్కో ప్రభుత్వం, రోసాటామ్ స్టేట్ కార్పొరేషన్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ మ్యూజియం అణుశక్తి చరిత్రను మాత్రమే కాకుండా, శాంతిపూర్వక అణు వినియోగ విజయాలను కూడా సమగ్రంగా పరిచయం చేస్తోంది.

విశాఖపట్నం విశ్రాంత ఆర్చ్‌బిషప్ మోస్ట్ రెవ. డాక్టర్ ప్రకాశ్ మల్లవరపుమృతిపై.. ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు తుదిశ్వాస విడవడం ఎంతో బాధాకరమని లోకేశ్ పేర్కొన్నారు. విద్యావంతుడిగా, ఆధ్యాత్మికవేత్తగా ఆయన తన జీవితాన్ని క్రైస్తవ సమాజ సేవకు అంకితం చేశారని కొనియాడారు. విజయవాడ బిషప్‌గా, కడప బిషప్‌గా, ఏలూరు డయాసిస్ అపోస్టోలిక్ అడ్మినిస్ట్రేటర్‌గా, విశాఖపట్నం మెట్రోపాలిటన్ ఆర్చ్‌బిషప్‌గా, శ్రీకాకుళం అపోస్టోలిక్ అడ్మినిస్ట్రేటర్‌గా డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు విశిష్ట సేవలు అందించారని స్మరించుకున్నారు. ఆయన సేవలు కేవలం చర్చి పరిమితుల్లోనే కాకుండా సమాజంలోని అన్నివర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆదర్శవంతమైన జీవనశైలి, వినయం, ప్రేమాభిమానాలతో పేదల సంక్షేమానికి కృషి చేసిన బిషప్‌గా ఆయన చిరస్మరణీయులుగా నిలిచిపోతారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నివాళులు అర్పించారు నారా లోకేశ్. ఉందని ఆమె ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో కవిత ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నిర్ణయం అత్యంత దారుణమని ఆమె అభివర్ణించారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా, కనీసం సమీక్ష కూడా నిర్వహించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు పాఠశాలలు మూసివేతపై దృష్టి సారించడాన్ని విమర్శించారు.

## సిగరెట్ తాగడం ఎంత హానికరమో.. సమాజానికి వైసీపీ అంతకంటే హానికరం

పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఎప్పుడూ లైన్ దాటి అధికారాన్ని ఉపయోగించరని, కానీ జగన్ రెడ్డి రోజూ లైన్ దాటుతారని చెప్పారు. సిగరెట్ తాగడం ఎంత హానికరమో.. సమాజానికి వైసీపీ అంతకంటే హానికరమని హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రతిరోజూ కూటమి నేతలు ప్రజలకు చెప్పాలని పేర్కొన్నారు.

ఏపీలో జగన్ అరాచక పాలన రాకూడదు..

ఏపీలో జగన్ అరాచక పాలన మళ్లీ రాకూడదంటే.. 'గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, కూటమి అగైన్ అండ్ అగైన్' అని చాటి చెప్పాలని మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన 93శాతం స్ట్రైక్ రేటుతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిందని వ్యాఖ్యానించారు. నాడు పోలింగ్ బూత్ స్థాయిలో వెనకడుగు వేయకుండా జెండా పట్టుకుని నిలబడిన ప్రతి కార్యకర్త శ్రమ, ధైర్యమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలను మరిచిపోతే ఏ రాజకీయ నాయకుడు, ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాగించలేదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలవబోయే నాయకులందరి కోసం తాము కష్టపడాల్సిన సమయం ఆసన్నమైందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

గ్రూపు రాజకీయాలు కడితే పతనం తప్పదు..

గ్రూపు రాజకీయాలు కడితే పతనం తప్పదని మంత్రి పయ్యావుల హెచ్చరించారు. కార్యకర్తలు, నేతలు అలకలు వీడాలని అన్నారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అలిగి పార్టీకి దూరమవ్వద్దని చెప్పారు. కొట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. రాయలసీమ రాజకీయాల్లో అప్రమత్తత అవసరమని తెలిపారు. గొడ్డలి పార్టీపై నిరంతర పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మనం ప్రభుత్వంలో ఉన్నామని నిద్రపోవద్దని చెప్పారు. టీడీపీ శ్రేణులు ఓటర్ లిస్ట్‌పై పట్టు సాధించాలని దిశానిర్దేశం చేశారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఐదు నిర్ణయాలకు సంబంధించిన కీలక విషయాలను వెల్లడించారు. ఎస్ఐఆర్, నీట్-సీబీఎస్ఈ పరీక్షల వివాదం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల కష్టాలు, అణగారిన వర్గాల సమస్యల వంటి అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఇండియా కూటమి తదుపరి సమావేశం తేదీని ఖరారు చేసినట్లు తెలిపారు.. ఎస్ఐఆర్, ఓట్ల లూటీ, ఎన్నికల అక్రమాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయాలని ఇండియా కూటమి నేతలు నిర్ణయించారు. నీట్, సీబీఎస్ఈ విద్యార్థులకు జరిగిన అన్యాయానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. దేశ ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు సహా ఇతర సమస్యలపై చర్చకు అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం అత్యంత విషాదకరం

కూలిపోవడంతో లిక్విడ్ స్టీల్ కార్మికులపై పడటం వల్ల పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు .ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక సంస్థల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని వైఎస్ జగన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రమాద బాధితులు, వారి కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని విశాఖ జిల్లా, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. బీహార్ రాష్ట్రంలోని ఔరంగాబాద్ సమీపంలో నెల్లూరు జిల్లా నుంచి కాశీయాత్రకు వెళ్తున్న ప్రైవేట్ బస్సు రోడ్డు ప్రమాదానికి గురై ముగ్గురు భక్తులు మృతిచెందిన ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా నుంచి ఉత్తర భారతదేశ యాత్రకు బయల్దేరిన యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సును ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరగడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సంగం మండలానికి చెందిన ఇద్దరు, ఆత్మకూరుకు చెందిన ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ఈ తీరని విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రమాదంలో గాయపడిన 15 మంది యాత్రికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన, బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇది సూచిస్తుంది. ప్రజాప్రతినిధులు, దౌత్యవేత్తలు, అంతర్జాతీయ మీడియా సమక్షంలో దేశం తన గళాన్ని విప్పే అరుదైన అవకాశం ఇది. ఈ వేదికల పరంగా చూస్తే జవహర్‌లాల్ నెహ్రూ, నరేంద్ర మోదీల ప్రస్థానాల మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తుంది.

## సిఎం విజయ్‌తో చెస్ ఆడిన ప్రజ్ఞానంద..

ఆర్.ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. విన్సెంట్ కీమర్(జర్మనీ)పై అతడు గెలుపొంది నార్వే చెస్ టోర్నీ టైటిల్ విజేతగా నిలిచిన తొలి భారతీయుడిగా ప్రజ్ఞానంద రికార్డు సృష్టించాడు. ఈ నేపథ్యంలో సోమవారం తమిళనాడు సిఎం విజయ్‌ని సెక్రటేరియట్‌లో అతడు తన తల్లిదండ్రులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా సిఎం విజయ్ కాసేపు ప్రజ్ఞానందతో కలిసి సరదాగా చెస్ ఆడాడు. కొద్దిసేపే జరిగిన ఈ ఆటలో కొన్ని ఎత్తుల్లోనే సిఎం విజయ్‌కు ప్రజ్ఞానంద చెక్ పెట్టాడు. నార్వే చెస్ టోర్నీలో అద్భుతమైన విజయం సాధించిన ప్రజ్ఞానందను సిఎం అభినందించారు. అతడి ప్రదర్శనతో తమిళనాడు గర్విస్తోందని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వం తరఫున రూ.50 లక్షల చెక్కును రివార్డు అందించారు. అనంతరం ప్రజ్ఞానంద మాట్లాడుతూ.. విజయ్ ఇంత బాగా చెస్ ఆడుతారని తాను ఊహించలేదని అన్నాడు. " ఆయన చెస్ ఆడతారని ఎవరూ చెప్పలేదు. ముఖ్యమంత్రి నన్ను చెస్ బోర్డు తీసుకురమన్నారు. బోర్డు మీద పావులు అమర్చి అప్పటికప్పుడు ఆట మొదలు పెట్టాం. ఆయన బాగా ఆడారు. చెస్ ఎప్పుడు ఆడతారని ఆయన్ను అడిగాను.. తన స్నేహితులతో అప్పుడప్పుడు ఆడతానని చెప్పారు. నేను గెలిచాను. కానీ, విజయ్ ఇంత బాగా ఆడతారని అస్సలు ఊహించలేదు" అని అన్నాడు. భారత చెస్ గ్రాండ్‌మాస్టర్ రమేశ్‌బాబు ప్రజ్ఞానంద నార్వే చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. నార్వే చెస్ టైటిల్ గెలిచిన తొలి భారత ఆటగాడిగా ఆర్ ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. ఈ నేపథ్యంలో సోమవారం తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్‌ని ప్రజ్ఞానంద తన తల్లిదండ్రులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రజ్ఞానందను అభినందించడమే గాక అతడితో సరదాగా చెస్ ఆడాడు. అతడి ప్రదర్శనతో తమిళనాడు గర్విస్తోందని పేర్కొన్న విజయ్ ప్రజ్ఞానందకు రూ. 50 లక్షల చెక్కును రివార్డుగా అందించారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నార్వే చెస్ టోర్నీలో ప్రపంచ నంబర్‌వన్, డిఫెండింగ్ చాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను రెండుసార్లు ఓడించిన తొలి భారతీయుడిగా ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. ఓస్లో వేదికగా జరిగిన టోర్నీలో ప్రజ్ఞానంద ఫైనల్లో జర్మనీ గ్రాండ్‌మాస్టర్ విన్సెంట్ కీమర్‌ను మట్టికరిపించి చాంపియన్‌షిప్ కిరీటాన్ని కైవసం చేసుకున్నాడు. టోర్నీ ఆరంభంలో తడబడిన ప్రజ్ఞానంద చివరి దశలో అనూహ్యంగా పుంజుకున్నాడు. పదో రౌండ్ ప్రారంభానికి ముందు 15 పాయింట్లతో ప్రజ్ఞానంద ముందు వరుసలో నిలిచాడు. ఆఖరి రౌండ్‌లో విన్సెంట్ కీమర్‌ను ఓడించిన ప్రజ్ఞానంద నార్వే చెస్ టైటిల్‌ను తొలిసారి సొంతం చేసుకున్నాడు. ఇక నార్వే చెస్ టోర్నీ విజేతగా నిలిచిన ప్రజ్ఞానందకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్రమోదీ సహా పలువురు అభినందించారు. ప్రపంచవ్యాప్త అస్థిరతల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖతో కుదిరిన అవగాహన ప్రకారం 'వాధ్వానీ-ఏఐ' సంస్థ రూపొందించిన 'శిశు మాపన్ యాప్' ఆధారంగా అనుసంధానం జరుగుతుందని పేర్కొన్నారు.

# కర్నూలు అభివృద్ధికి భారీ పెట్టుబడులు

మంత్రి టీజీ భరత్.





కర్నూలు ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్ : కర్నూలులో నిర్వహించిన కాపు బలిజ సేవా సంఘం ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి.జి. భరత్ జిల్లాలో గత రెండేళ్లలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ, ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతంకు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చామని చెప్పారు. ప్రారంభంలో రూ.2,500 కోట్లుగా భావించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రాజెక్టు ప్రస్తుతం రూ.6,000 కోట్లకు పైగా విస్తరించిందని, అదనంగా మరో రూ.3,000 కోట్ల పెట్టుబడులతో కొత్త ప్రాజెక్టును చేపట్టేందుకు సంస్థ ముందుకు వచ్చిందని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఓర్వకల్లుకు నీటి సరఫరా లైన్ ఏర్పాటు కాలేదని, ప్రస్తుతం తమ ప్రభుత్వం ఆ పనిని పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. అలాగే గతంలో ఇబ్బందులు ఎదుర్కొన్న జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్రస్తుతం ప్రభుత్వంపై నమ్మకంతో రూ.6,000 కోట్ల విస్తరణ ప్రణాళికను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్న మంత్రి, ఈ అంశంపై ఎన్. చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ నిరంతరం సమీక్షిస్తున్నారని చెప్పారు. యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని, వారికి అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఇంజినీరింగ్ కళాశాలలతో చర్చలు జరుపుతున్నామని వెల్లడించారు. అవినీతి మచ్చ లేకుండా తమ కుటుంబం రాజకీయాలు చేస్తోందని పేర్కొన్న మంత్రి, ప్రజలకు మంచి చేసే నాయకులు ఎవరో, కేవలం మాటలు చెప్పే నాయకులు ఎవరో గుర్తించే అవగాహన ఉందన్నారు. కర్నూలు నగరంలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి టీజీ భరత్ తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి





కర్నూలు ప్రతినిధి జూన్ 08 యువతరం న్యూస్ : మార్కాపురం గ్రామానికి చెందిన కురువ మల్లికార్జున మరియు వాల అన్న కుమార్తె కురువ మంజుల ఇంటర్మీడియట్ సిట్ కోసం వెల్దుర్తికి వెళ్ళు ప్రయాణంలో చెట్లమల్లాపురం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం గడివేముల మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు బాలచిన్ని బావమరిది కుమ్మరి మాచెర్ల నందికొట్కూరుకు బైక్‌పై వెళుతుండగా ఆటో ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో గాయపడి కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను కూడా కాటసాని రామభూపాల్ రెడ్డి పరామర్శించారు. వైద్యులను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న కాటసాని రామభూపాల్ రెడ్డి, వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను కోరారు.

# ఐఐటి ,జేఈఈ మెయిన్స్, నీట్ పేర్లతో పుస్తకాలను అమ్ముతూ విద్యా వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి

పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ.




కర్నూలు ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్: కర్నూలు జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ,ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఐఐటి జేఈఈ మెయిన్స్ ,నీట్ పుస్తకాల పేర్లతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, తక్షణమే విద్యాశాఖ అధికారులు గుర్తింపు రద్దు చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు.సోమవారం నాడు స్థానిక కర్నూలు కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కి పి.డి.ఎస్.యు నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు అక్రమంగా పుస్తకాల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు . జూనియర్ కళాశాల యాజమాన్యాలు ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ,నీట్ అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ కళాశాలలో అరకొర వసతులతో విద్యను బోధిస్తున్నారని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలుకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి జూనియర్ కళాశాలల గుర్తింపులు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఒకే బ్రాంచ్ అనుమతి తీసుకొని రెండు బ్రాంచ్లు నడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు షాహీద్,జిల్లా నాయకులు మద్రిస్వామి, ఉరుకుంద, మనోహర్ పాల్గొన్నారు.

# సాంకేతికత వినియోగం పెంచాలి

ఈ-సమన్లు, ఈ-ప్రాసిక్యూషన్, అపోలీస్ యాప్ వినియోగంపై ప్రత్యేక అవగాహన.

జూలై 11 న లోక్ అదాలత్.... రాజీ పరిష్కార కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలి... సమన్వయంతో పనిచేయాలి.

కోర్టు కానిస్టేబుళ్లు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన...

అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా.






కర్నూలు ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్ : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో కోర్టు కానిస్టేబుళ్ళ మరియు పోలీసు అధికారులతో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ ...న్యాయ ప్రక్రియలను వేగవంతం చేయడానికి, పారదర్శకతను పెంచడానికి ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. కోర్టులకు సంబంధించిన ఈ-సమన్లుజారీ, వాటి సకాలంలో అమలు, డిజిటల్ విధానంలో నివేదికల వంటి అంశాలపై పోలీసులకు సూచనలు చేశారు. అలాగే ఈ-ప్రాసిక్యూషన్ వ్యవస్థ ద్వారా కేసుల వివరాలు, చార్జ్‌షీట్లు, కోర్టు విచారణల సమాచారాన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సహాయంతో ఆన్‌లైన్‌లో సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. కోర్టు కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పెండింగ్ అంశాలను తగ్గించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అపోలీస్ యాప్ ప్రతి అధికారి తమ మొబైల్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని, దాని ద్వారా అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖలో డిజిటల్ సేవల వినియోగం పెరగడం వల్ల విధుల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. జూలై 11 న రానున్న లోక్ అదాలత్ నిర్వహణలో పెండింగ్ కేసులలో రాజీ పరిష్కారం అయ్యే కేసులను గుర్తించి సంబంధిత పక్షాలకు సహకారం అందించాలని సూచించారు. పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు, కోర్టుమానిటరింగ్ సీఐ రామయ్య నాయుడు, కోర్టు కానిస్టేబుళ్లు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# డీఎస్సీ-2025 అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి: ఆర్. వెంకటేశ్వర్లు



కర్నూలు ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్ : మెగా డీఎస్సీ-2025 నియామక ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కర్నూలు కలెక్టర్ డాక్టర్ సిరి కి వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గత డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాల కారణంగా ఎస్సీ అభ్యర్థులతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాలలో స్పోర్ట్స్ కోటా కింద అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని, అభ్యర్థుల మెరిట్ జాబితాను కలెక్టర్ కార్యాలయంలో బహిరంగంగా ప్రదర్శించాలని ఆయన కోరారు. అలాగే డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ వ్యవహారంపై బాధ్యత వహించి రాజీనామా చేయాలని కూడా వెంకటేశ్వర్లు కోరారు. అర్హులైన అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ న్యాయపోరాటం కొనసాగిస్తుందని, కూటమి ప్రభుత్వంపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమానికి ముందు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నె మరకల వెంకటేష్, ఉపాధ్యక్షులు అవతారం, గంధం చంద్రశేఖర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురేష్, వైస్ ఎంపీపీ వేమన్న, పత్తికొండ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నారాయణ దాసు, కోడుమూరు నియోజకవర్గ అధ్యక్షుడు బొజ్జన్న, మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షుడు జయపాల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొదిరిపాడు వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిత్రకంటి మల్లికార్జున, రేలంపాడు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను నిర్దేశించిన గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టండి


జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.





కర్నూలు ప్రతినిధి జూన్ 08 యువతరం న్యూస్ : అర్జీలను నిర్దేశించిన గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వికలాంగులు, వృద్ధులతో స్వయంగా మాట్లాడి వారి నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రీవెన్స్ స్వీకరణ ప్రక్రియ పూర్తయ్యిన వెంటనే, అదే రోజు అన్ని ఫిర్యాదులను ఆన్లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెచ్‌ఓడి లు అర్జిదారులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యను పరిష్కరించకపోతే దానికి గల కారణాలను వివరించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను పెండింగ్ లేకుండా ఆడిట్ చేయాలన్నారు. ఫీడ్‌బ్యాక్‌లో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, సమస్యల పరిష్కారం మరింత నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు రీ ఓపెన్ కాకూడదన్నారు. అదే విధంగా ఎట్ టు వ్యూ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలన్నారు. అధికారులు అర్జిదారులతో మర్యాదగా, సహానుభూతితో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ తలారి 'రౌడీయిజం'



జర్నలిస్ట్‌పై జేబురౌడీలా పడ్డ 'సేవకుడు' విజయుడు:

ఫోన్ లాక్కొని, అనుచరులతో దాడికి యత్నం!

కలెక్టర్, ఎస్పీ పర్మిషన్ ఉంటేనే ఫోటోలు తీయాలా?

తలారి 'సొంత రాజ్యాంగం'పై ముక్కున వేలేసుకుంటున్న జనం!

ఖాకీల దెబ్బకు దిగొచ్చిన గర్వం.. ఎఫ్ఐఆర్ నమోదు. కలెక్టర్ ..

ఈ 'అవినీతి తిమింగలాన్ని' సస్పెండ్ చేయండి.



కర్నూలు ప్రతినిధి జూన్ 08 యువతరం న్యూస్ : క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వ్యవస్థలు ఎంతలా భ్రష్టుపట్టిపోతున్నాయో, కిందిస్థాయి సిబ్బందికి అధికార అహంకారం ఏ రేంజ్‌లో తలకెక్కిందో చెప్పడానికి ఓర్వకల్ మండలం ఉయ్యాలవాడలో జరిగిన ఈ అరాచకమే సజీవ సాక్ష్యం! సమాజంలో జరుగుతున్న అక్రమాలను వేలెత్తి చూపడమే ఆ జర్నలిస్ట్ చేసిన నేరమా? నిబంధనల ఉల్లంఘనను కెమెరాలో బంధిస్తే ఒక ప్రభుత్వ నౌకరు వీధి రౌడీలా ప్రవర్తించాలా? జర్నలిస్ట్‌పై బూతుపురాణంతో విరుచుకుపడి, భౌతిక దాడికి తెగబడ్డ స్థానిక తలారి (గ్రామ సేవకుడు) విజయుడి దౌర్జన్యకాండ ఇప్పుడు కర్నూలు జిల్లావ్యాప్తంగా పెను సంచలనం రేపుతోంది.

**పొలాలు వదిలి.. బస్టాండ్ అడ్డాగా సాగిన 'దగా'!**

గత ఏడాది అక్టోబర్ 6వ తేదీ ఉదయం 7:30 గంటల సమయం.. రైతుల పొలాల్లో తిరిగి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి చేయాల్సిన అత్యంత కీలకమైన 'పంట నమోదు' (క్రాప్ బుకింగ్) కార్యక్రమాన్ని సదరు తలారి విజయుడు ఉయ్యాలవాడ గ్రామ బస్టాండ్ సెంటర్‌లో కూర్చొని దర్జాగా, తూతూమంత్రంగా కానిచ్చేస్తున్నాడు. ప్రభుత్వ ఆశయాలకు నడిరోడ్డుపై తూట్లు పొడుస్తూ సాగుతున్న ఈ పెద్ద దగాను స్థానిక జర్నలిస్ట్ మల్లికార్జున గమనించారు. నిబంధనల ఉల్లంఘనను సాక్ష్యాలతో సహా నిరూపించేందుకు తన మొబైల్ ఫోన్‌లో ఫోటోలు, వీడియోలు తీశారు.

**గుమ్మడికాయ దొంగలా ఉలిక్కిపాటు.. జర్నలిస్ట్‌పై వీధిరౌడీలా దాడి.**

తాను చేస్తున్న లీలలు ఎక్కడ పైఅధికారులకు తెలిసి తన ఉద్యోగం ఊడుతుందోనన్న భయంతో తలారి విజయుడు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. తప్పు ఒప్పుకోవాల్సింది పోయి, 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్నట్లు.. జర్నలిస్ట్ మల్లికార్జునపైకి లంఘించి ఆయన చేతిలోని మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కున్నాడు. తాను జర్నలిస్ట్‌నని, ఫోన్ ఇవ్వాలని కోరినప్పటికీ.. కనీస సంస్కారం, ప్రభుత్వ ఉద్యోగి అనే విచక్షణ మరిచి, అందరి ముందూ అత్యంత నీచమైన పదజాలంతో బూతుపురాణం అందుకున్నాడు. అంతటితో ఆగకుండా, తన వెనుక ఉన్న 'బ్యాక్‌గ్రౌండ్' చూపిస్తానంటూ, తన అనుచరులను ఉసిగొల్పి జర్నలిస్ట్‌పై భౌతిక దాడికి సైతం తెగబడ్డాడు.

**తలారి 'సొంత' చట్టాలు.**

"పంట నమోదును రికార్డు చేయాలంటే కలెక్టర్, పోలీసుల పర్మిషన్ ఉండాలి.. లేకపోతే కుదరదు" అంటూ సదరు తలారి విజయుడు కొత్త చట్టాలు మాట్లాడటం చూస్తుంటే, అతని అజ్ఞానానికి, లోపల జరుగుతున్న పెద్ద అక్రమాలకు అద్దం పడుతోంది. ప్రభుత్వ కార్యక్రమాలను కవర్ చేసే జర్నలిస్టులకే పర్మిషన్లు కావాలంటున్న ఈ మేధావి.. పొలాలు వదిలి బస్టాండ్‌లో క్రాప్ బుకింగ్ చేయడానికి ఏ కలెక్టర్ పర్మిషన్ ఇచ్చారో సమాధానం చెప్పాలి. ఇందులో ఏదో పెద్ద కుంభకోణమే దాగి ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఖాకీల షాక్.. పోలీస్ స్టేషన్‌లో 'ఎఫ్ఐఆర్' నమోదు.**

ఈ అరాచకంపై బాధితుడు మల్లికార్జున వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో న్యాయపోరాటానికి దిగారు. జర్నలిస్ట్‌పై దౌర్జన్యం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని భావించిన పోలీసులు ప్రాథమిక విచారణ జరిపారు. తలారి విజయుడి దౌర్జన్యం, బూతుల పర్వం, బెదిరింపులు నిజమేనని తేలడంతో అతనిపై క్రిమినల్ కేసు (ఎఫ్ఐఆర్) నమోదు చేసి గట్టి షాక్ ఇచ్చారు. చట్టం ముందు ఏ రౌడీజం సాగదని పోలీసులు నిరూపించారు.

**కలెక్టర్ యాక్షన్ ఏంటి..? తక్షణమే సస్పెండ్ చేయాల్సిందే!**

ఈ దౌర్జన్యకాండపై బాధితుడు సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్‌ను స్వయంగా కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. "ప్రభుత్వ రూల్స్‌కు వ్యతిరేకంగా పంట నమోదు చేస్తూ, పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్నారనే అనుమానంతోనే నాపై దాడి చేశారు" అని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు ఇప్పటికే క్రిమినల్ కేసు నమోదు చేసినందున, ప్రభుత్వ నిబంధనలను నడిరోడ్డుపై ఖూనీ చేసి, విలేకరిపై దాడికి తెగబడిన సదరు తలారి విజయుడిని తక్షణమే ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని, శాఖాపరమైన విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని జర్నలిస్ట్ సంఘాలు మరియు బాధితుడు జిల్లా కలెక్టర్‌ను బలంగా డిమాండ్ చేస్తున్నారు.

# కర్నూలు జిల్లాలో ఎరువుల పంపిణీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

కర్నూలు ప్రతినిధి జూన్ 08 యువత న్యూస్ : కర్నూలు జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీ సక్రమంగా జరుగుతున్నదని జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్. వరలక్ష్మి తెలిపారు. సోమవారం కర్నూలు మండలంలోని మానా గ్రోమోర్ సెంటర్, శివ రామకృష్ణ ఫెర్టిలైజర్స్ మరియు కల్లూరు మండలంలోని లక్ష్మీపురం రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన ఆమె ఎరువుల నిల్వలు, విక్రయాల నమోదు, రైతుల బుకింగ్ ప్రక్రియ మరియు ఆపాయిమ్స్ యాప్ అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆధార్ ఆధారిత ఎరువుల బుకింగ్ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సహకార సంఘాల (పాక్స్ ) సిబ్బంది మరియు లైసెన్స్ పొందిన రిటైల్ డీలర్లు రైతుల భూ వివరాలను ధృవీకరించి ఆపాయిమ్స్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు. రైతులు తమ ఆధార్ నంబర్ ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకుని, తమకు అవసరమైన ఎరువులను ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. అలాగే రైతులు తమకు అనుకూలమైన, ఇష్టమైన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఎంపిక చేసుకొని అక్కడ నుంచే ఎరువులు పొందవచ్చని వివరించారు. అన్ని రిటైల్ ఎరువుల డీలర్లు మరియు విక్రయ కేంద్రాలు తప్పనిసరిగా ఆపాయిమ్స్ యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతుల ఆధార్ ధృవీకరణ అనంతరం ఓటీపీ ఆధారంగా మాత్రమే విక్రయాలు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మాన్యువల్ విక్రయాలు చేయరాదని స్పష్టం చేశారు. రైతులకు ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రిటైల్ డీలర్లు, పాక్స్ సిబ్బంది మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సమన్వయంతో పనిచేయపనిచేయాలని సూచించారు. సందర్శన సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్లు, విక్రయాల నమోదు పత్రాలు, ఆపాయిమ్స్ పోర్టల్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా, డీఏపీ మరియు ఇతర రసాయన ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎరువుల కొరత లేదని, అవసరమైన మేరకు నిల్వలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, పాక్స్ ప్రతినిధులు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



# కర్నూలు సర్వజన వైద్యశాలలో అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్‌కు విజయవంతంగా విపుల్ శస్త్రచికిత్స

### 50 లక్షల మందిలో ఒకరికి వచ్చే అరుదైన సమస్యకు
### ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా ఉచిత చికిత్స.
### వైద్యులను సత్కరించిన రోగి బంధువులు.





కర్నూలు ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జనరల్ సర్జరీ విభాగం వైద్యులు అత్యంత అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్‌కు విజయవంతంగా విపుల్ (విప్ల్ ప్రొసీజర్ ) శస్త్రచికిత్స నిర్వహించి ఓ యువతి ప్రాణాలను కాపాడారు. శస్త్రచికిత్స అనంతరం పూర్తిగా కోలుకున్న రోగిని సోమవారం డిశ్చార్జ్ చేయగా, రోగి బంధువులు ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందాన్ని ధన్వంతరి సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, అదనపు డీఎంఈ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 50 లక్షల మందిలో ఒకరికి మాత్రమే కనిపించే అరుదైన వ్యాధికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.20 లక్షలకుపైగా ఖర్చు అవుతుందని, అదే చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ ఆరోగ్య సేవ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా అందించడం గర్వకారణమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 18 ఏళ్ల యువతి మే 9న తీవ్రమైన కడుపు నొప్పితో జనరల్ సర్జరీ విభాగంలో చేరింది. జనరల్ సర్జరీ ఆరవ యూనిట్ హెడ్ ప్రొఫెసర్ డా. జంగా జయరాం పలు వైద్య పరీక్షలు, స్కానింగ్ నివేదికలను పరిశీలించి, ఆమెకు ప్యాంక్రియాస్ తల భాగంలో (హెడ్ అఫ్ పాంక్రీస్ ) అత్యంత అరుదుగా కనిపించే "సాలిడ్ సూడోప్యాపిల్లరీ ఎపిథీలియల్ నియోప్లాసం" (స్పెన్ ) ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం దాదాపు ఆరు గంటల పాటు కొనసాగిన అత్యంత క్లిష్టమైన విపుల్ ప్రొసీజర్‌లో భాగంగా ప్యాంక్రియాటిక్ గ్యాస్ట్రోస్టమీ శస్త్రచికిత్సను వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. శస్త్రచికిత్స అనంతరం రోగి వైద్యుల పర్యవేక్షణలో సంతృప్తికరంగా కోలుకుని సాధారణ ఆహారం తీసుకునే స్థితికి చేరుకోవడంతో 18 రోజుల చికిత్స అనంతరం సోమవారం డిశ్చార్జ్ చేశారు. డా. జయరాం మాట్లాడుతూ, స్పెన్ అనేది అత్యంత అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్ అని, ఈ శస్త్రచికిత్స విజయవంతం కావడానికి ఆసుపత్రి సూపరింటెండెంట్, సర్జరీ విభాగాధిపతి డా. హరిచరణ్ మార్గదర్శకత్వంతో పాటు సర్జికల్ ఆంకాలజీ, అనస్థీషియా, ఎండోక్రైనాలజీ, పల్మనాలజీ, రేడియాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయం కీలకమైందని తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కూడా అత్యాధునిక, క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించే సామర్థ్యం ఉందని ఈ కేసు మరోసారి నిరూపించిందన్నారు. ఈ శస్త్రచికిత్సలో ప్రొఫెసర్ డా. జంగా జయరాం, అనస్థీషియా ప్రొఫెసర్ డా. రామ్ శివ నాయక్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. చైతన్య వాణి, డా. బిసన్న, డా. విజయశంకర్, డా. జగన్‌మోహన్ రెడ్డి, డా. దీప్తి, డా. మీనా, డా. రాథోడ్, డా. జగదీష్, డా. చంద్రకాంత్, డా. ప్రీతి, డా. గౌస్‌తో పాటు థియేటర్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది సమిష్టిగా పాల్గొని విజయవంతం చేశారు.

# వేంపెంట శ్రీ రామాలయం ప్రతిష్ట మహోత్సవానికి అందరికీ ఆహ్వాన పత్రికలు ఇచ్చిన చైర్మన్- టేకూరి. రామసుబ్బమ్మ



పాములపాడు జూన్ 8 యువతరం న్యూస్ :- పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామం లో ఈనెల-15, 16, 17 వ తేదీలలో జరిగే శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్సమేత శిఖర ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవానికి రావాలని ఆలయ చైర్మన్ టేకూరి.రామసుబ్బమ్మ ఆహ్వాన పత్రికలను నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఒ మండల కన్వీనర్ మాంద్ర.సురేంద్రనాథ్ రెడ్డి లకు, అందరూ ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు, మీడియా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు ఒ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు శ్రీ రామాలయ పునర్ ప్రతిష్ఠ మహోత్సవానికి అందరికీ పేరుపేరునా ఆహ్వానం పలుకుతూ ఏడు సంవత్సరాల నిరీక్షణకు ముగింపు 31/03/2019 తారీఖు నా, స్వర్గీయ టేకూరి గాండ్ల కృష్ణుడు, టేకూరి.రామ సుబ్బమ్మ మరియు కొంత మంది పెద్దల సమక్షంలో పునర్నిర్మాణానికి పునాదులు వేశారు. 98 సంవత్సరాల చరిత్రకు నూతన అధ్యాయం ప్రారంభం అవుతుందని అన్నారు. మా పూర్వీకులు భక్తి శ్రద్ధలతో పవిత్ర శ్రీ రామాలయం ( 15/02/1828 తారీఖు నా, స్వర్గీయ టేకూరు గాండ్ల చెంచు రెడ్డి భార్య బూసెమ్మ) నిర్మించారన్నారు.నేడు భగవంతుని అనంత కృపతో భక్తుల విశ్వాసంతో, గ్రామ ప్రజల సహకారంతో,ప్రభుత్వ అండదండలతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారుమరలా నూతన కాంతులను సంతరించుకొని దివ్య కాంతుల మధ్య, విరాజిల్లుతున్న శ్రీ రామాలయం పునర్ ప్రతిష్ఠా కార్యక్రమం జరుగుతుందన్నారు. శ్రీరాముని సంకల్పమే ఈ మహత్తర కార్యానికి మూలం అని అన్నారు. మా అమ్మ శ్రీ రామాలయ చైర్మన్ టేకూరి.రామ సుబ్బమ్మ ఆధ్వర్యంలో శ్రీ రామాలయ పునఃప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరగబోతోందన్నారు. నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో శ్రీ రామాలయం ప్రాంగణంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల అంటే జూన్ 15, 16, 17వ తేదీలలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వేదమంత్ర ఘోషల మధ్య యాగాలు, హోమాలు, వైదిక పూజలు, భక్తి సంగీత కార్యక్రమాలు, ఆధ్యాత్మిక వేడుకలు ఉంటాయన్నారు. వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద, వసతి ఏర్పాటు చేయబడిందని అన్నారు. ఎన్నో కార్యక్రమాలు తో పాటు, ముఖ్యం గా బాహుబలి హనుమాన్ శోభాయాత్ర, చెక్క భజన, కోలాటము ఆకర్షించబోతున్నాయని కొనియాడారు టేకూరి.నాగేష్ సింగపూర్ నుంచి అన్ని కార్యక్రమాలను పరివీక్షచదము ఒ స్వామి వారి సేవ భ్యాగ్యం కావడం చాలా ఆనందం గా ఉందిని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా అందరూ స్వామి వారి సేవలో పాల్గోనాలని, ముఖ్యం వెంపెంట చుట్టుపక్కల గ్రామాలు, పాములపాడు మడలంలోనీ, అన్ని గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరికి పేరు పేరు నా ఆహ్వానిస్తున్నాం అని అన్నారు. ఈ దివ్య పునఃప్రతిష్ఠా మహోత్సవానికి మీరు, మీ కుటుంబ సభ్యులతో సహా విచ్చేసి శ్రీ సీతారామచంద్ర హనుమాన్ స్వామివారి దివ్య ఆశీస్సులు పొందవలసిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామనీ అన్నారు.

# వీఆర్వోలపై అధిక పని ఒత్తిడి



పాములపాడు జూన్ 8 యువతరం న్యూస్ :- పాములపాడు మండలంలోని గ్రామస్థాయిలో పనిచేసే రెవెన్యూ అధికారులపై అధిక పని ఒత్తిడి కలగజేసి వారిని తీవ్ర మైన ఇబ్బందులకు గురి చేయడం తగదని మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు హుస్సేన్ భాష అన్నారు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని విఆర్వోలు అందరూ మృతి చెందిన విఆర్ఓ మహమ్మద్ హుస్సేన్ కు శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ , గ్రామ రెవెన్యూ అధికారి మహమ్మద్ హుస్సేన్ గారు మరణం జిల్లాలో ఉన్నటువంటి వీఆర్వోలకు, విలేజి సర్వేయర్ లకు,గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులకు ఇది ఎంతో బాధాకరమైనటువంటి విషయమన్నారు పై అధికారుల ఒత్తిడితో విఆర్వోలు పనిచేయలేక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు విఆర్ఓలపై అధిక పని ఒత్తిడిని తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం తాసిల్దార్ సుభద్రమ్మకు వినతి పత్రం అందించారు కార్యక్రమంలో విఆర్వోలు శివన్న రాముడు మక్బూల్ భాష సామేలు విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు సబ్సిడీతో ఎరువులు, అందిస్తాం


### చంద్రబాబుది రైతు సంక్షేమ ప్రభుత్వం
### మహమ్మదాబాద్‌లో రైతులకు ఎరువులు పంపిణీ చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





ఆమడగూరు, జూన్ 8: ( యువతరం న్యూస్ ) : రైతులకు వ్యవసాయ అవసరాలకు తగిన ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆమడగూరు మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో సోమవారం రైతులకు ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి, రైతులకు స్వయంగా ఎరువుల బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి రైతుకు ప్రభుత్వ సబ్సిడీతో నాణ్యమైన ఎరువులు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డి ఏ పి ఎరువు బస్తా రూ .1350 లతో యూరియా బస్తా రూ.268 లతో రైతులకు అందిస్తున్నామని అన్నారు. రైతులకు సరిపడేంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 120 బస్తాల డిఏపీ ( డి ఏ పి ), 140 బస్తాల యూరియా నిల్వ ఉంచినట్లు చెప్పారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు పనులు చేపట్టే విధంగా అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, ఓడి చెరువు మండల టీడీపి కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర,సొసైటీ అధ్యక్షుడు నరేష్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి ,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి: సిపిఐ డిమాండ్..!!



పెద్దవడుగూరు, జూన్ 08: యువతరం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం కుంటిసాకులతో పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని సిపిఐ మండల కార్యదర్శి వి. వెంకట్రాముడు యాదవ్ మండిపడ్డారు. పెద్దవడుగూరు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పేదలు, రైతులు, శ్రామికుల కోసం పాటుపడతామని, యూపీఏ ప్రభుత్వ హయాంలో పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నియంత్రిస్తామని ప్రజలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు.అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సామాన్య ప్రజలను విస్మరించి, కార్పొరేట్ రంగానికి దాసోహమంటూ పాలన కొనసాగించడాన్ని కమ్యూనిస్టు పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోలియం, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడుగూరు నారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, ఏఐటియుసి మండల కార్యదర్శి హుస్సేన్ పీరా, వడుగూరు టౌన్ కార్యదర్శి రంగనాయకులు, సిపిఐ నాయకులు ఓం నారాయణ,అల్లా బకాసు, రామయ్య, నాగేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, కిరణ్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# విష సంస్కృతి మాది కాదు: వైసిపి నాయకుడి వ్యాఖ్యలపై తాడపత్రి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ల ఆగ్రహం..!!



పెద్దవడుగూరు జూన్ 08 యువతరం న్యూస్ : తమది విష సంస్కృతి కాదని, గత వైసిపి ప్రభుత్వంలోనే టిడిపి నాయకులు, కార్యకర్తలపై లెక్కకు మించి అక్రమ కేసులు పెట్టారని తాడిపత్రి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మండిపడ్డారు. పెద్దవడుగూరు మండల కేంద్రానికి చెందిన వైసిపి మండల స్థాయి నాయకుడు భీమునిపల్లి రామచంద్రారెడ్డి సామాజిక మాధ్యమాల్లో జెసి బ్రదర్స్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్ట్ పెట్టారు. దీనిపై నిలదీసేందుకు, నిజానిజాలు మాట్లాడుకుందాం అంటూ తాడపత్రి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సోమవారం నేరుగా ఆయన ఇంటికి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వంలో సామాన్య కార్యకర్తలను సైతం వదలకుండా పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయించి, ఊళ్లు విడిచిపోయేలా చేసిన ఘనత ఆ పార్టీ నాయకులకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ఏ ఒక్క వైసిపి నాయకుడిపైనా వ్యక్తిగతంగా దాడులు చేయలేదని, అక్రమ కేసులు పెట్టలేదని స్పష్టం చేశారు. జెసి బ్రదర్స్ ఎల్లప్పుడూ ఇటువంటి విష సంస్కృతిని వీడాలని, గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారే తప్ప దాడులను ఎన్నడూ ప్రోత్సహించలేదని గుర్తుచేశారు. రామచంద్రారెడ్డి చేసిన అరాచకాలను ఆయన కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే తాము ఆయన ఇంటి వద్దకు వచ్చామే తప్ప, భౌతిక దాడులు చేయడానికో లేదా ఇతర చర్యలకో రాలేదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాడపత్రి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మల్లికార్జున, లక్ష్మీదేవి, అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

# డోన్ తాసిల్ద్దార్ రవికుమార్ కి వినతి పత్రం ఇచ్చిన గ్రామ రెవిన్యూ అధికారులు

### గ్రామ రెవెన్యూ అధికారి మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు కారణమైన ఆధికారులపై చర్యలు తీసుకోవాలి.....డోన్ గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం



(డోన్ ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్) : కర్నూలు జిల్లా వెంకయపల్లె గ్రామ గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ హుస్సేన్ రెవిన్యూ అధికారుల ఒత్తిడి తట్టుకోలేక 06/06/2026 నా ఆత్మహత్య చేసుకొని మరణించారని తన మృతికి అధికారుల ఒత్తిడినే కారణమని సూసైడ్ లేఖలో పేర్కొన్నారని కావున వీఆర్వో మృతిపై సమగ్ర విచారణ జరిపి మృతికి కారణమైన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలుపుతూ డోన్ మండల గ్రామ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో డోన్ తహసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం ఆయన మృతికి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు మల్లారెడ్డి, భాస్కర్ నాయుడు, మోహన్ రావు,కోలా మంజుల, యూనుష్, హరిత, భీమేశ్వరి, రత్నమ్మ, గోవిందు, హనుమంతు, సర్వేయర్లు విక్రమ్, గౌసియా, నవీన్, డోన్ మండల గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి





(డోన్ ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్) : నంద్యాలలో కలెక్టర్ ఆఫీస్ నందు జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఇంఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి,నంద్యాల జిల్లా కలెక్టర్ ఎస్.గనియా రాజకుమారి (ఐఏఎస్) మరియు జిల్లా లోని ఎమ్మెల్యే లు,వివిధ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్,జిల్లా లోని అన్ని డిపార్ట్ మెంట్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి రెండేళ్ళు కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి




(డోన్ ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్) : చాపిరేవులలో ఎస్.ఆర్.ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశంపార్టీ నంద్యాల జిల్లా స్థాయిలో ప్రజా ప్రభుత్వానికి రెండేళ్ళు కార్యక్రమం నంద్యాల జిల్లా అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్యే గౌరు చరితమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇంఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి,మరియు జిల్లా లోని ఎమ్మెల్యే లు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల భూమిని అప్పగించాలి

### పిజి ఆర్ఎస్ లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన జాలవాడి గ్రామ ప్రజలు



పెద్దకడబూరు జూన్ 8 (యువతరం న్యూస్ ప్రతినిధి) : పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామ ప్రజలు సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ గ్రామ దేవతలకు చెందిన సర్వే నంబర్ 190లోని 9.39 ఎకరాల భూమిని ప్రస్తుతం ఇతర గ్రామస్తులు సాగు చేస్తున్నారని, ఆ భూమిని తిరిగి దేవతలకే అప్పగించాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్లను కలిసి సమస్యను వివరించి, గ్రామదేవతల ఆస్తిని పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్.ఐ.ఆర్ సర్వేపై నియోజకవర్గ స్థాయి సమీక్ష

### రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

### మంత్రాలయం టిడిపి ఇన్చార్జి నల్లగౌని రాఘవేంద్ర రెడ్డి




మంత్రాలయం జూన్ 8 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మంత్రాలయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలకు సర్ స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ సర్వేపై సమగ్రంగా అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితాలో పేర్లు, వివరాలు సక్రమంగా నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే సర్వే ప్రక్రియలో ప్రజలకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ, అవసరమైన పత్రాల సమర్పణలో సహకారం అందించాలని క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో బి ఎల్ ఓ లు పనిచేసి సర్వే విజయవంతం కావడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం రైతులకు రాజాముద్రతో కూడిన పాస్ బుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్,ఇన్చార్జిలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# ఎండలో ఉపాధి హామీ కూలీలకు జనసేన నేతల మజ్జిగ పంపిణీ



అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ నేమాల హరి జూన్ 8 యువతరం న్యూస్: చోడవరం ముద్దుర్తి గ్రామంలో దాహార్తి తీర్చిన సేవా కార్యక్రమం చోడవరం మండలం ముద్దుర్తి గ్రామంలో ఎండ తీవ్రత మధ్య ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన శ్రామికులకు జనసేన పార్టీ నాయకులు మజ్జిగ, తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మండుతున్న ఎండల్లో కష్టపడి పనిచేస్తున్న కూలీల దాహార్తిని తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పీ.వి.ఎస్.ఎన్. రాజు, చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం మాధవి రామ అప్పారావు ఆదేశాల మేరకు చోడవరం మండల జనసేన సెక్రటరీ గేంజి శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గొర్లి శంకర్, గణేష్, తోకూరి నూకరాజు, పోలిశెట్టి లోకేష్, బందారు సతీష్ తదితరులు ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ మరియు వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎండాకాలంలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారికి తాగునీరు, మజ్జిగ అందించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ జనసేన పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ మంగా శ్రీనివాసరావు, సియాద్రి జగదీష్, భోగాపురం నాయుడు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నంద్యాల లో ప్రజా ప్రభుత్వానికి రెండేళ్లు విస్తృత సాయి సమావేశం

### స్థానిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి......కోట్ల సుజాతమ్మ




(డోన్ ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్) : నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా ప్రభుత్వానికి రెండేళ్లు విస్తృత స్థాయి సమావేశంలో డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుజాతమ్మ, మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు,కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై మరింత విశ్వాసం పెంపొందించాలన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని,వారి కృషితోనే పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేసి పార్టీ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని సుజాతమ్మ, పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వానికి బలమైన మద్దతు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇంచార్జ్,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి,మైనార్టీ నాయి శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్యే గౌరు చరిత,ఎమ్మెల్యే బుడ్డా శేషిరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయ సూర్య,మాజీ మంత్రి ఏరా ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,జిల్లా ప్రతినిధులు,చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేతన సవరణ, డీఏ బకాయిల విడుదలపై విద్యుత్ ఉద్యోగుల ఆవేదన

### ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి



రేపల్లె, జూన్ 08, యువతరం న్యూస్: విద్యుత్ ఉద్యోగులకు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాల్సిన వేతన సవరణ (పీఆర్సీ) మార్చి-2026 నాటికి జరగాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని విద్యుత్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ పరిశా వెంకటేశ్వరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025 సంవత్సరానికి సంబంధించిన రెండు డీఏలు, 2026 సంవత్సరానికి సంబంధించిన ఒక డీఏ బకాయిని కూడా ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేతన సవరణ, డీఏ బకాయిలు వెంటనే అమలు చేస్తే ఉద్యోగులు తమ పిల్లల విద్యా ఖర్చులను సులభంగా భరించడంతో పాటు గృహ రుణాలు తీసుకున్న వారు ఈఎంఐ భారం తగ్గించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే కొత్తగా రుణాలు పొందాలనుకునే వారికి అధిక మొత్తంలో రుణాలు మంజూరయ్యే అవకాశం కలుగుతుందని చెప్పారు. విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా వేతన సవరణ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ కార్యదర్శి వెంటనే స్పందించి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. పెన్షనర్ల ఆర్థిక పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకుని విద్యుత్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని తక్షణమే అమలు చేయడంతో పాటు మూడు డీఏ బకాయిలను విడుదల చేసి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని పరిశ వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 112 ఫిర్యాదులు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.



కర్నూలు ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్: కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 112 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) తన కుమారుడు సూర్యనారాయణకు ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి ఇద్దరు మహిళలు రూ.3 లక్షలు తీసుకుని మోసం చేశారని పత్తికొండకు చెందిన షేకమ్మ ఫిర్యాదు చేశారు.

2) ఈడిగ నరసింహులు గౌడు గ్రామంలో ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద సుమారు 40 మంది నుండి లక్షలలో అప్పులు తీసుకుని తిరిగి చెల్లించకుండా మోసానికి పాల్పడుతున్నాడని కర్నూలు మండలం , జి. సింగవరం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి, చిట్టెమ్మ, మాజీ సర్పంచ్ నారాయణ, కురవరాజు తదితరులు ఫిర్యాదు చేశారు.

3) కడపకు చెందిన గంజికుంట సురేఖదేవి ఒకేషనల్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి రూ.6 లక్షలు తీసుకుని మోసం చేసిందని కర్నూలు, శ్రీరామనగర్‌కు చెందిన చిన్నపుల్లయ్య ఫిర్యాదు చేశారు.

4) తాను రైతుల నుంచి కమిషన్ ఏజెంట్‌గా సేకరించిన 76 బస్తాల మిరప పంటను గుంటూరుకు చెందిన రాంబాబుకు పంపించానని , రూ.7 లక్షలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని , రైతులకు డబ్బులు చెల్లించేందుకు రెండు ఎకరాల పొలం కూడా అమ్మాల్సి వచ్చిందని కల్లూరు మండలం , పెద్దకోట్టాల గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ ఫిర్యాదు చేశారు.

5) తాను నకిలీ పట్టా సృష్టించి భూమి విక్రయించానని ఇద్దరు వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజీ చేస్తామని ఇప్పటికే రూ.2 లక్షలు తీసుకుని , ఇంకా రూ.1 లక్ష ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని తాను కొలిమి పని చేసుకుని జీవిస్తున్నానని, వారి బెదిరింపుల వల్ల ప్రాణభయం ఉందని రక్షణ కల్పించాలని పెద్దకడబూరు మండలంకు చెందిన పరమేష్ ఫిర్యాదు చేశారు.

6) నేను హైదరాబాద్ మున్సిపాలిటీలో పని చేస్తున్నాను. బజాజ్ కంపెనీలో సెల్‌ఫోన్ కొనుగోలు చేయడానికి వెళ్లిన సమయంలో పరిచయమైన కొందరు వ్యక్తులు కలిసి లక్ష కు ఎక్కువ వడ్డీ ఇస్తామని మొదటగా ఆశ చూపించారు. పొలాలపై రుణాలు ఇప్పిస్తామని , హైదరాబాద్ పటాన్ చెరువు, జూబ్లీహిల్స్ లలో ఇళ్లు అమ్ముతామని అనంతపురం కు చెందిన ఉపేంద్రతో పాటు మరికొందరు కలిసి తన తరపున మరికొందరి నుంచి కూడా దశలవారీగా రూ. 5 కోట్ల వరకు డబ్బులు సేకరించి మోసానికి పాల్పడ్డారని తుగ్గలి మండలం , రాంపల్లి గ్రామానికి చెందిన లాలప్ప ఫిర్యాదు చేశారు.

7) తన కుమారుడికి కర్నూలు రిజిస్టర్ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి రూ.80 వేలు తీసుకుని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు మండలశీ, దిన్నె దేవరపాడు గ్రామానికి చెందిన మద్దిలేటి ఫిర్యాదు చేశారు.

8) వసంత్ కుమార్ తనతో స్నేహపూర్వకంగా వ్యవహరించి, తన ఫ్లాట్ బాండ్ పత్రాలు తీసుకుని, వాటి ఆధారంగా శ్రీరామ్ చిట్స్‌లో రూ.5 లక్షల రుణం తీసుకుని లోన్ డబ్బులు కట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని నా ఫ్లాట్ పత్రాలు తిరిగి ఇప్పించాలని ఎమ్మిగనూరు మండలం, కోటేకల్లు గ్రామానికి చెందిన ఈరన్న ఫిర్యాదు చేశారు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్ , రామయ్య నాయుడు , రామాంజులు పాల్గొన్నారు.

# కోడుమూరు తహసిల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ నిర్వహణ

కోడుమూరు జూన్ 8 యువతరం న్యూస్ : కోడుమూరు తాసిల్దార్ కార్యాలయంలో గత శుక్రవారం నాడు నూతన ఎమ్మార్వోగా సి నాగరాజు బాధ్యతలు స్వీకరించాడు. సోమవారం నాడు తాసిల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మార్వో సి నాగరాజు మరియు అగ్రికల్చర్ ఆఫీసర్ రవి ప్రకాష్ పలువురు అధికారులు పాల్గొన్నారు. రెండు అర్జీలు తమ దృష్టికి వచ్చినట్టు ఈ సమస్యలకు పరిష్కారం త్వరితగతిన చేపట్టనున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. కోడుమూరు మండల పరిధిలో ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి ప్రజలు ఎవరైనా తమ సమస్యలు ఉంటే అర్జీ రూపంలో తమ దృష్టికి తీసుకొని రావచ్చు అని ఎమ్మార్వో సి. నాగరాజు తెలిపారు.

# సామాన్యులకు భారంగా అవుతున్న వంట గ్యాస్ ధర లను తక్షణం రద్దు చేయాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ నగర సహాయ దంభోళం శ్రీనివాసరావు డిమాండ్.



కర్నూల్ ప్రతినిధి జూన్ 08 యువతరం న్యూస్ : సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసనగా జూన్ 9న రాస్తారోకో ను ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని (వీధి )వీధులు తిరుగుతూ అనంతరం సూర్యనారాయణ స్వామి గుడి కర్నూలు టు బెంగళూరు ఫ్లై ఓవర్ (గుత్తి పెట్రోల్ బంక్ ) వద్ద సిపిఐ నగర సమితి ఆధ్వర్యాన గ్యాస్ బండ మోస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఎడాపెడా గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. యుద్ధాన్ని సాకుగా చూపి చమురు ధరలను ఇప్పటికే భారీగా పెంచేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ పై రూ.8 పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ పై సుమారు రూ.1300 పెంచేసిందన్నారు. తాజాగా ఎల్ పి జి గ్యాస్ ధర ను రూ.29 పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. మన కళ్ళ ముందర మనరాష్ట్రంలో ( కేజీ బేసిన్) కృష్ణా, గోదావరి నదులలో లభ్యమవుతున్న గ్యాస్ నిక్షేపాలను రిలయన్స్ కంపెనీ గుజరాత్, మహారాష్ట్రలకు తరలించుకుపోవడం దారుణము కనుక ప్రజలందరూ ఏకమై రేపు జరుగు ప్రస్తారోకో ను జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎన్.ఆంజనేయులు నాగరాజు, రబియా గిడ్డయ్య చారి, మల్లేశ్వరి, గౌరీ, సులోచన, రమణ, నబిసా, మద్దిలేటి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీ ఇద్దరు మృతి...




బుక్కరాయసముద్రం జూన్ 08 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామ సమీపంలోని చెన్నంపల్లి గ్రామం వద్ద సోమవారం జరిగిన యాక్సిడెంట్ లో వెంకటాపురం గ్రామానికి చెందిన ఇద్దరు మృతి చెందగా ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు అందించిన వివరాల మేరకు వెంకటాపురం గ్రామానికి చెందిన బంగి నాగభూషణ(44) తండ్రి బంగి పెద్ద ఎర్రప్ప, ఎమ్ కుల్లాయప్ప (35) తండ్రి కొండన్న చాంద్ బాషా వారందరూ దిన కూలి చేసుకొని జీవనం సాగించేవారు సోమవారం నార్పల లో కూలి పనికి పోయి తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనం మీద వస్తుండగా చెన్నంపల్లి క్రాస్ వద్దకు రాగానే కేశేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు ద్విచక్ర వాహనం మీద అనంతపురం నుండి నార్పల కు వెళ్తుండగా వేగంగా వచ్చి ఢీకొట్టడంతో బంగి నాగభూషణ అక్కడికక్కడే మరణించాడు. కుల్లాయప్పకు బలమైన గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మరణించాడు. బంగి నాగభూషణ భార్య నిర్మల తో పాటు ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు. కుల్లాయప్పకు భార్య కృపా దేవి తో పాటు ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ రెండు కుటుంబాలు దుఃఖం సాగరంలో మునిగారు ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బ్యాగ్ లిఫ్టింగ్ కేసులో నలుగురు ముద్దాయిల అరెస్ట్.

### హర్యానా రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా పట్టివేత.




కర్నూల్ ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్ : ఈ ఏడాది మే 14వ తేదీన కర్నూలుకు చెందిన తల్లి, కుమార్తె అయిన సావిత్రమ్మ మరియు శ్రీలతలు హైదరాబాద్ వెళ్లేందుకు కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సు కోసం వేచి ఉన్నారు. ఈ సమయంలో నలుగురు వ్యక్తులు వారికి సహాయం చేస్తున్నట్లు నటిస్తూ వారి బ్యాగులు, లగేజీని బస్సులో పెడుతున్నట్లు నమ్మించారు. అనంతరం బాధితుల లగేజీని తెరిచి, అందులో ఉన్న సుమారు 6½ తులాల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి ఆభరణాలను అపహరించి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, అందుబాటులో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. ఫుటేజీల్లో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను గుర్తించి వారి వివరాలు సేకరించగా, వారు హర్యానా రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులుగా తేలింది. తదుపరి దర్యాప్తులో ముద్దాయిలను గుర్తించి అరెస్ట్ చేయగా, వారి వద్ద నుంచి దొంగిలించబడిన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించారు. కేసు ఛేదనలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది: సీఐ విక్రమసింహా ఎస్ఐ శరత్ కుమార్ ఎస్ఐ గోపి పోలీసు సిబ్బంది జీనస్, మురళి, సుబ్బరాయుడు, ఈశ్వర్, గోవింద్ కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## పెరిగిన పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలకు నిరసనగా నేడు కోడుమూరులో వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో




కోడుమూరు జూన్ 8 యువతరం న్యూస్ : పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం నాడు రాస్తారోకో కార్యక్రమ కార్యాచరణ గురించి నేడు స్థానిక సిపిఐ కార్యాలయంలో వామపక్షాల సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ, జిల్లా సమితి సభ్యులు బి కృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి బి రాజు, సిపిఎం మండల కార్యదర్శి కె. రాజు,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి డి. శేష్ కుమార్ లు మాట్లాడుతూ, రేపు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని నిర్వహించబోయే రాస్తారోకోను వామపక్షాల నాయకత్వం కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు. పదేపదే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం నోరు మెదపడం లేదని వారు విమర్శించారు. ఇది నిరుపేద ప్రజల పైన కార్మికుల పైన తీరని భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ ఎరువుల ధరలను అధికంగా పెంచేసి వ్యవసాయ రంగాన్ని ఇబ్బందులకు గురి చేసిందని, అందుకోసమే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు కొనసాగుతాయని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి ,బజ్జీల వీరన్న, హమాలి సంఘం అధ్యక్షులు, బి సుంకన్న, బీ బజారి, చేనేత కార్మిక సంఘం నాయకులు లక్ష్మన్న ,రైతు సంఘం నాయకులు గొల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా శ్రీ అనఘాష్టమి వ్రతం నిర్వహణ






పామిడి, యువతరం న్యూస్: పట్టణంలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం ఆశ్రమంలో సోమవారం శ్రీ అనఘాష్టమి వ్రతం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. పరమపూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్యానుగ్రహంతో, పూజ్య శ్రీ బాల స్వామీజీ వారి ఆదేశానుసారం జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ అనఘాష్టమి వ్రతం, ప్రత్యేక పూజలు, మహా మంగళహారతిలో భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. అనంతరం ప్రత్యేక తోరం (రక్ష)ను స్వీకరించి గురుదేవుల ఆశీస్సులు అందుకున్నారు.కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదం, అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుకలో ప్రధాన సేవాకర్తలు, శ్రీ శ్రీ గురుదత్త సేవా సమితి కార్యవర్గ సభ్యులు, మహిళా భక్తులుతో పాటు పెద్ద సంఖ్యలో శ్రీ దత్త భక్తులు పాల్గొని కార్యక్రమ విజయానికి సహకరించారు.ఆశ్రమ ప్రాంగణం అంతా భక్తి పారవశ్యంతో నిండిపోగా, శ్రీ దత్త నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## అగ్నిమాపక శాఖ వేలం ప్రకటనకు విశేష స్పందన




ఉత్తరాంధ్ర ప్రతినిధి, జూన్ 8 యువతరం న్యూస్: విశాఖపట్నం జిల్లా అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో వినియోగంలో లేని పాత వాహనాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు జిల్లా విపత్తు నిర్వహణ మరియు అగ్నిమాపక సేవల శాఖ అధికారి ప్రకటన విడుదల చేశారు. అగ్నిమాపక కేంద్రం వద్ద ఉన్న ఇండికా కారు (రిజిస్ట్రేషన్ నం. ఏపీ 09 ఏజెడ్ 4044, టాటా 2005 మోడల్) ను ప్రజా వేలం ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. ఈ వేలం జూన్ 10, 2026న ఉదయం 10:30 గంటలకు విశాఖపట్నంలోని అగ్నిమాపక కేంద్రం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించబడనుంది. వాహనాన్ని కొనుగోలు చేయాలనుకునే ఆసక్తి గల వ్యక్తులు వేలానికి ముందు వాహనాన్ని పరిశీలించవచ్చని అధికారులు పేర్కొన్నారు. అత్యధిక ధర కోట్ చేసిన వ్యక్తికి నిబంధనల ప్రకారం వాహనం కేటాయించబడుతుందని వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన వారు మరిన్ని వివరాల కోసం జిల్లా అగ్నిమాపక కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. వాహనం పరిశీలనకు మరియు ఇతర సమాచారం కోసం 9963728301 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ వేలం ద్వారా ప్రభుత్వ ఆస్తుల పారదర్శక నిర్వహణకు తోడ్పాటు అందించడంతో పాటు ప్రజలకు తక్కువ ధరలో వాహనం కొనుగోలు చేసే అవకాశం లభించనుంది.

## యాప్ ద్వారా ఎరువుల పంపిణీ






వెల్దుర్తి జూన్ 8 యువతరం న్యూస్: ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా యూరియా మరియు డిఏపి ఎరువుల పంపిణీ కార్యక్రమమును రైతు సేవ కేంద్రం రామళ్లకోట మరియు వెల్దుర్తి పట్టణంలోని ఎరువు దుకాణాలలో సోమవారం పర్యవేక్షించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు సాగు చేసిన పంట అనుసారంగా యూరియా మరియు డిఏపి ఎరువులను ఎరువుల దుకాణంలో గాని లేదా గ్రామములోని రైతు సేవ కేంద్రాలలో ఓటీపీ అనుసంధానంతో ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా పొందవచ్చు అని తెలిపారు. రైతులు యూరియా మరియు డిఏపి తీసుకోవడానికి వెళ్ళినప్పుడు ఆధార్ తో అనుసంధానమైన ఫోన్ నెంబర్ ను తీసుకువెళ్లవలసి ఉంటుంది అన్నారు. మండలంలో పంటల సాగుకు అనుగుణంగా తగినన్ని యూరియా, డి ఏ పి మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి ఎరువులకు ఎటువంటి కొరత లేదు అని తెలిపారు. కౌలు పై లేదా ఈనాము పొలాలు లేదా దేవదాయ భూములలో సాగు చేసినట్టయితే అటువంటి రైతులు రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి నమోదు చేసుకొని ఎరువులు పొందగలరు అన్నారు.

# పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తున్నాం

లబ్ధిదారులు వెంటనే గృహాలలో చేరుకోవాలి.

పరిశ్రమలు ,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త.

ఈ రోజు 576 టిడ్కో గృహాల ను లబ్ధిదారులకు అప్పగిస్తున్నాం.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.





కర్నూలు ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్ : పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తున్నాం , అప్పగింత జరిగిన టిడ్కో గృహాలలో లబ్ధిదారులు వెంటనే చేరుకోవాలి అని పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త లబ్ధిదారులను కోరారు. సోమవారం కర్నూలు నగరం సమీపంలో జగన్నాథ గట్టు ప్రాంతం టిడ్కో గృహాల సముదాయంలో 576 గృహాలు లబ్ధిదారులకు అప్పగించే కార్యక్రమము లో పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త పాల్గొని ప్రసంగిస్తూ... పేదవారికి సొంత ఇంటిని కలిగి ఉండడం ఒక కల అని దానిని కూటమి ప్రభుత్వం సాకారం చేస్తూ ఉన్నదని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం పదివేల గృహ సముదాయానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మధ్యలో వచ్చిన ప్రభుత్వం పనులు పూర్తి చేయలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం రావడం వలన పనులు ఊపందుకొని 2500 గృహాలు పూర్తి చేసి అప్పగించడం జరిగిందని. ఈరోజు 576 గృహాలు అప్పగించడం జరుగుతూ ఉందని ఇందులో కర్నూలు అసెంబ్లీ క్రిందకు వచ్చే 350 గృహాలు కూడా ఉన్నవని తెలిపారు. ఈ గృహ సముదాయానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చాలావరకు పూర్తి అయినవని లబ్ధిదారులు వెంటనే గృహాలలో చేరుకోవాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు వెంటనే చేస్తామని , నీటి సమస్య ఉండదని ఈ సమస్యను జిల్లా కలెక్టర్ పరిష్కరిస్తారని తెలిపారు. ఇక్కడ పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటుకు కర్నూలు ఎస్పీతో మాట్లాడడం జరిగిందని లబ్ధిదారులు చేరుకున్న వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సముదాయం పక్కనే ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమల సముదాయం వస్తుందని అందులో మీకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ కాలేజీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సముదాయానికి చెందిన రోడ్డు మ్యాప్స్ లాంటి బోర్డు వివరాలు , చీకటి లేకుండా అన్ని ప్రదేశాలలో లైట్లు ఏర్పాటు చేయాలని , చట్టబద్ధంగా కాలనీకి , గృహాలకు ఉండవలసిన అన్ని సౌకర్యాలు కాంట్రాక్టర్ చే వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా కంచి రాజేశ్వరి , పరమేశ్వరమ్మ , వరలక్ష్మి , కోదండ రాముడు , సావిత్రి , బొబ్బిలి రాజ్యం , కే భాగ్యమ్మ , వేదాంతం చక్రధర్ మొదలగు లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా ఇంటి తాళం , స్వాధీన పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ / కర్నూల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఏ సిరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పదివేల ఇళ్లలో 2,500 గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయగా, సోమవారం మరో 576 గృహాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు.గృహాలను స్వీకరించిన లబ్ధిదారులు వెంటనే వాటిలో నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ గృహ సముదాయం భవిష్యత్తులో 40 వేల నుంచి 50 వేల మంది నివసించే పెద్ద టౌన్‌గా అభివృద్ధి చెందే అవకాశముందని పేర్కొన్నారు. ఇప్పటికే అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టామని, తాగునీటి సరఫరాలో కొంత సమస్య ఉన్నప్పటికీ దానిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, పైప్‌లైన్ పనులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. లబ్ధిదారుల సౌకర్యార్థం పెన్షన్ల పంపిణీని స్థానికంగానే నిర్వహిస్తున్నామని, త్వరలోనే ఫెయిర్ ప్రైస్ షాప్ (ఎఫ్‌పీ షాప్), అంగన్‌వాడీ కేంద్రం, బస్సు రవాణా వంటి అవసరమైన సేవలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గృహ రుణాలకు సంబంధించి బ్యాంకులు ఒత్తిడి చేస్తున్న విషయాన్ని కొందరు లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్న కలెక్టర్, లబ్ధిదారులు చెల్లించాల్సిన వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం ఇప్పటికే రూ.14 కోట్ల వరకు భరించిందని తెలిపారు. లబ్ధిదారులు ఇంట్లో నివాసం ప్రారంభించిన తర్వాత క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించాలని సూచించారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణాల విషయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న గృహాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలు స్థిర నివాసం ఏర్పరచుకుని ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కర్నూలులో వేలాది పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటం వెనుక రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చొరవే ప్రధాన కారణమని చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. గృహాల నిర్మాణ పురోగతిపై అధికారులు ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించేలా మంత్రి చర్యలు తీసుకోవడం వల్లే పెద్ద ఎత్తున లబ్ధిదారులకు ఇళ్లను అందజేయడం సాధ్యమైందన్నారు. మంత్రి టి.జి. భరత్ కర్నూలు అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పట్టుదలతో పనిచేస్తున్నారని, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. గతంలో టీ.జి. వెంకటేష్ మంత్రిగా ఉన్న సమయంలో కర్నూలు నగరం మరియు పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేస్తూ, అదే అభివృద్ధి దృక్పథంతో ప్రస్తుతం మంత్రి టి.జి. భరత్ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక ప్రాంతంలో భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని, దాదాపు రూ.50 వేల కోట్ల పెట్టుబడులతో కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న చర్యలు కర్నూలు జిల్లా అభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 576 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందజేయడం సంతోషకర విషయమని, గృహాలు పొందిన ప్రతి కుటుంబం వెంటనే అక్కడే నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాలనీల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది మున్సిపాలిటీ స్థాయికి ఎదిగే అవకాశాలు ఉన్నాయని, ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరింత ఫలవంతం అవుతాయని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ లబ్ధిదారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశానికి కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , టిడ్కో ఎస్.ఇ. శేష సాయి , ఈ.ఈ. పెంచలయ్య , డి.ఈ. మనోహర్ , బొందిళ్ళ కార్పొరేషన్ డైరెక్టర్ విక్రమ్ సింగ్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శేషగిరి , బిజెపి ప్రతినిధి గీతామాధురి , తెలుగుదేశం నాయకులు శ్రీకాంత్ , సోమిశెట్టి నవీన్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రెండేళ్ల పాలనలో అన్నీ మోసాలే

చంద్రబాబు, పవన్ కళ్యాణ్,

లోకేష్ ల వ్యంగ్య పాత్రలతో వేషధారణ

సుపరిపాలన అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిది

అప్పనంగా 57 ఎకరాల భూమినీ మింగేసిన భరత్

హామీల అమలు చేయడంలో కూటమి వైఫల్యం

రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి




ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 8 యువతరం న్యూస్ : కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు సందర్భంగా వాసుపల్లి ఆధ్వర్యంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, వైసీపీ నేతలు, దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి జిల్లా పరిషత్ జంక్షన్ ఆమ్కోసా ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. చెడు వినకు, చూడకు, మాట్లాడకు, అనే వానర ఆకృతులతో చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ మాస్కులతో ధరించిన వ్యంగ్య వేషధారణలు వినూత్నంగా ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో వివిధ కులాల పెద్దలు, మత సంఘాల పెద్దలు, అనుబంధ సంఘాల పెద్దలు పాల్గొని కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై వారి వారి అభిప్రాయాలు తెలిపారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అనేక మోసాలు చూసామన్నారు. గత ప్రభుత్వం పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేసి సుపరిపాలన అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు పవన్, కళ్యాణ్, లోకేష్ వైసీపీ కన్నా అత్యధికంగా పథకాలు ఇస్తామని సూపర్ సిక్స్ అంటూ ప్రజల నడ్డి విరుస్తున్నారు దక్షిణాది రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ లోనే అత్యధికంగా పెట్రోల్ డీజిల్ ధరలు భగ్గు మంటున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక దేవాలయాల విధ్వంసం చూసామన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్న కూటమి నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. రైతులు యూరియా కోసం లైన్లు కట్టడం చూసాము, సమయానికి యూరియా అందక పంట నష్టపోయారన్నారు. కూటమి వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. పేదలకు వైద్య విద్యను అందించే ఉద్దేశ్యం తో నిర్మించిన 17మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేసిన దుర్మార్గులు చంద్రబాబు,లోకేష్ పవన్ కళ్యాణ్.. అని అన్నారు అమరావతి ఎత్తిపోతల పథకానికి వేల కోట్ల ప్రజాధనం వృధా చేస్తున్నారు. ఉత్తరాంధ్ర వైద్య ప్రదాయిని కేజీహెచ్ అభివృద్ధి కి 500కోట్ల వైసీపీ పాలనలో ఇచ్చారనీ వాసుపల్లి గుర్తు చేశారు 2029లో జగన్మోహన్ రెడ్డి పాలన రావడం ఖాయం అని వాసుపల్లి స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు వెంటేశ్వర స్వామి గుడికి దండాలు పెట్టి గుడిమెట్లకి కుంకుమ, పసుపు రాసి దేవుణ్ణి కూడా మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు చంద్రబాబు అండ్ కో దేవాలయాలపై దాడులు చేస్తే నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు. అందుకే పవన్ ఆసుపత్రిలో జాయిన్ అయి లంగ్స్, ముక్కుకి ఆపరేషన్లు చేయించుకుంటున్నాడు. పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి ని జైల్లో పెట్టాలి అన్నాడు. ఆ మాటకి సిగ్గుండాలని ఎద్దేవా చేశారు. అమిత్ షా దగ్గర జగన్మోహన్ రెడ్డికి మంచిపేరు ఉంది. అందుకే అమిత్ షా చంద్రబాబు నాయుడు ని దగ్గరకు కూడా రానివ్వడం లేదన్నారు కొంతమంది అమ్ముడుపోయిన కార్పొరేటర్లు వలనే భరత్ అప్పనంగా 57ఎకరాల భూమి నీ కొట్టేసాడన్నారు మళ్లీ మా ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక గీతం యూనివర్సిటీ పేరుతో దోచుకున్న పేదల భూమిని వెనక్కి తీసుకుని వస్తాం అని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ తెలిపారు. చంద్రబాబు చేసిన అవినీతి అక్రమాలపై , ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను పోస్టర్ లు ద్వారా ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం న్యాయవాది ప్రేమ్ కుమార్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ కె మోసెస్, బీసీ సెల్ తిరుమల దేవి, 31 వ వార్డు సీనియర్ నాయకులు శేఖర్, వార్డు మైనార్టీ అధ్యక్షులు సిహెచ్ కరుణాసాగర్, 35వ వార్డు సీనియర్ నాయకులు చక్రధర్, 36వ వార్డు కార్యదర్శి మహమ్మద్ భాష, 37వ వార్డ్ సీనియర్ నాయకులు కళ్యాణముని, 32 వార్డు బూత్ కమిటీ కార్యదర్శి రామారావు, 33 వ వార్డు నుండి బి శ్రీనివాస్ రెడ్డి, బి లక్ష్మి, 34వ వార్డు జీ కనకరాజు, పాస్టర్ కుర్నిలీస్, 42వ వార్డు ఎం వెంకటేశ్వరరావు, పాల్గొని రౌండ్ టైం సమావేశంలో మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్ కోడిగుడ్లల పూర్ణిమ శ్రీధర్,తోట పద్మావతి,బిపిన్ జైన్,వార్డ్ ప్రెసిడెంట్ ,నీలపు సర్వేశ్వర రెడ్డి,పీతల వాసు, దశమంతులు మాణిక్యాలరావు ,దొడ్డి బాపూఆనంద్,పిన్నింట్ల రాజారెడ్డి, ముత్తాబత్తుల రమేష్, గురజారపు రవి, ముజీబ్ ఖాన్, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ లింగం శ్రీను,మాజీ కార్పొరేటర్ పత్తిరపల్లి రాము, మాజీ కోఆప్షన్ మెంబెర్ షరీఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ గనగల రామరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ దేవిడ్ రాజు,జిల్లా సెక్రటరీ అభిరెడ్డి ఆది విష్ణు రెడ్డి , స్టేట్ బీసీ నాయకులు లండ రమణ, స్టేట్ నాయకులు కనకలే ఈశ్వరరావు, దస్మంతుల చిన్ని, వేలంగిని రావు, భానుమూర్తి, షబీర బేగం, బోరా విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఈతలపాక విజయ్ భాస్కర్,జిల్లా ప్రెసిడెంట్ సనపల రవీంద్ర,వడ్డాది దిలీప్,ప్రసాద్,236 బూత్ ప్రెసిడెంట్స్,జిల్లా అనుబంధ సంఘాల, సౌత్ అనుబంధ సంఘాల,వార్డ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ఘోర ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు



ఉత్తరాంధ్ర ప్రతినిధి, జూన్ 8 యువతరం న్యూస్ : విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందడం పట్ల విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు (ఫ్లోర్ లీడర్) పి. విష్ణుకుమార్ రాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు భగవంతుడు ధైర్యం, మనోబలం ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన కార్మికులు త్వరగా కోలుకునే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ, “దేశానికి కీలకమైన పారిశ్రామిక సంస్థ అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇలాంటి విషాదకర ఘటన చోటుచేసుకోవడం అత్యంత బాధాకరం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా యాజమాన్యం భద్రతా ప్రమాణాలను రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలి. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తరపున వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ రేపు ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించడంతో పాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించనున్నట్లు పేర్కొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై మాజీ మంత్రి, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు తీవ్ర దిగ్భ్రాంతి



ఉత్తరాంధ్ర ప్రతినిధి, జూన్ 08 యువతరం న్యూస్ : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ప్రమాదంలో గాయపడిన కార్మికులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి, వారు త్వరగా కోలుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించడంతో పాటు, బాధిత కుటుంబాల పునరావాసం, సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి కీలక పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలని కురసాల కన్నబాబు సూచించారు.

# పెండింగ్ గ్రీవెన్సులను బియాండ్ ఎస్ ఎల్ ఏ లోగా పరిష్కరించండి

**ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి**

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన 313 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి జూన్ 08 యువతరం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించి దరఖాస్తులను నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధి లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి, శాఖల మధ్య సమన్వయంతో లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 10 నుంచి 19 వరకు ప్రభుత్వం ప్రత్యేక థీమ్‌లతో నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా జూన్ 13న జిల్లాలో "బంగారు కుటుంబం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 వేల మంది పాల్గొనేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్య ప్రణాళికాధికారి (సీపీఓ)ను నోడల్ అధికారిగా నియమించినట్లు పేర్కొంటూ, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. అలాగే జూన్ 10 నుంచి 20 వరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఔట్‌రీచ్ కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారుల అనుభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకమైన





'తల్లికి వందనం'కు సంబంధించిన సమస్యల పరిష్కారంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చోటుచేసుకోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గడువు దాటిన (బియాండ్ ఎస్ఎల్ఏ) ఫిర్యాదులను అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పొడిగింపులు ఉండవని తెలిపారు. ప్రస్తుతం వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్సులను తక్షణమే పరిష్కరించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను క్లియర్ చేయాలని ఆదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఏ కేసులను వెంటనే పరిష్కరించని అధికారులపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రీ-ఓపెన్ కేసులను వచ్చే సోమవారం నాటికి పూర్తిగా క్లియర్ చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో విఫలమయ్యే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వివిధ అభివృద్ధి పనుల అమలులో శాఖల మధ్య సమన్వయ లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో అధికారులు సున్నితంగా స్పందిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అక్షరాంధ్ర, యోగాంధ్ర, యూనిఫైడ్ ఫ్యామిలీ డేటా అప్‌డేట్, స్వర్ణగ్రామ్, స్వర్ణవార్డు తదితర కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. అన్ని శాఖలు ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా పని చేయాలని కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు.


**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రజా ఫిర్యాదులు**

1) మిద్దూరు మండలం, తలముడిపి గ్రామానికి చెందిన బి. చిన్నస్వామి తనకు సర్వే నెం.273లో 2.75 ఎకరాల భూమి ఉందని పేర్కొంటూ, ఆ భూమికి పట్టాదారు పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

2) రుద్రవరం మండలం, ముత్తలూరు గ్రామానికి చెందిన సంగ రామసుబ్బయ్య తనకు చెందిన వ్యవసాయ భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదైందని, సంబంధిత రికార్డులను పరిశీలించి సవరణ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3) సిరివెళ్ల మండలానికి చెందిన జి. నారాయణ తనకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ప్రయోజనం అందలేదని పేర్కొంటూ, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

# నెలకు మీ ఇంట్లో ఎన్ని లీటర్ల నూనె వాడుతున్నారు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ హాఫ్ లీటర్ రూల్ పాటించండి!





చాలామంది హోటల్ ఫుడ్ కంటే ఇంటి భోజనం మేలు అనుకుంటారు. కానీ, ఇంట్లో వండే కూరలు, పప్పుల్లో నూనె ధారగా పోసే అలవాటు ఉంటే, అది తెలియకుండానే మిమ్మల్ని గుండె జబ్బుల వైపు నెడుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంట్లో వండే ఆహారం ఎంత స్వచ్ఛమైనదైనా, అందులో వాడే నూనె పరిమాణం సరిగ్గా లేకపోతే అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని చెబుతున్నారు. ఒక కుటుంబం నెలకు మీ ఇంట్లో ఎన్ని లీటర్ల నూనె వాడుతున్నారు.? ఆరోగ్యంగా ఉండాలంటే ఈ హాఫ్ లీటర్ రూల్ పాటించండి!

# ప్లాస్టిక్ బాటిల్ ఉంటే చాలు.. ఇంట్లోనే తాజా వెల్లుల్లిని పండించవచ్చు! సింపుల్ గార్డెనింగ్ టిప్స్ మీ కోసమే..

ఇంట్లోని ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగించి తక్కువ స్థలంలోనే తాజా వెల్లుల్లి, వెల్లుల్లి ఆకులను ఎలా పండించవచ్చో ఇక్కడ వివరించబడింది. ఈ పద్ధతి ద్వారా కొన్ని నెలల్లోనే తాజా వెల్లుల్లి గడ్డలను పొందవచ్చు. అలాగే మధ్యమధ్యలో వెల్లుల్లి ఆకులను కోసుకుని కూరల్లో వాడుకోవచ్చు. ఇది తక్కువ స్థలం ఉన్న అపార్ట్‌మెంట్‌లలో నివసించే వారికి, బాల్కనీ గార్డెనింగ్ చేసే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మార్కెట్లో వెల్లుల్లి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇలాంటి సమయంలో మనకు అవసరమైన వెల్లుల్లిని మనమే పండించుకుంటే డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, రసాయనాలు లేని స్వచ్ఛమైన ఆహారాన్ని పొందవచ్చు. ఇందుకోసం ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లను ఎలా ఉపయోగించాలో సరైన పద్ధతి ఇక్కడ ఉంది. అవును మీరు విన్నది నిజమే..పెరుగుతున్న వెల్లుల్లి ధరల నేపథ్యంలో, ఇంట్లోనే ప్లాస్టిక్ బాటిళ్లలో వెల్లుల్లిని పండించడం ఒక అద్భుతమైన ఆలోచన. దీనికోసం పెద్ద తోట లేదా ఖరీదైన కుండీలు అవసరం లేదు. కేవలం 1 లేదా 2 లీటర్ల ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు ఉంటే సరిపోతుంది. మార్కెట్లో వెల్లుల్లి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇలాంటి సమయంలో మనకు అవసరమైన వెల్లుల్లిని మనమే పండించుకుంటే డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, రసాయనాలు లేని స్వచ్ఛమైన ఆహారాన్ని పొందవచ్చు. ఇందుకోసం ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లను ఎలా ఉపయోగించాలో సరైన పద్ధతి ఇక్కడ ఉంది. అవును మీరు విన్నది నిజమే..పెరుగుతున్న వెల్లుల్లి ధరల నేపథ్యంలో, ఇంట్లోనే ప్లాస్టిక్ బాటిళ్లలో వెల్లుల్లిని పండించడం ఒక అద్భుతమైన ఆలోచన. దీనికోసం పెద్ద తోట లేదా ఖరీదైన కుండీలు అవసరం లేదు. కేవలం 1 లేదా 2 లీటర్ల ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు ఉంటే సరిపోతుంది. ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు1 లేదా 2 లీటర్లవి తీసుకోవాలి.







సారవంతమైన మట్టి, వర్మీ కంపోస్ట్ లేదా పశువుల ఎరువు అవసరం. పెద్ద పరిమాణంలో ఉన్న వెల్లుల్లి రెబ్బలు తీసుకోవాలి. ముందుగా ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేసి, దాని పైభాగం (మూత ఉండే వైపు) కత్తిరించాలి. బాటిల్ అడుగున, చుట్టూ చిన్న రంధ్రాలు చేయాలి. ఇది అదనపు నీరు బయటకు వెళ్లడానికి, వేర్లకు గాలి అందడానికి సహాయపడుతుంది. ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు1 లేదా 2 లీటర్లవి తీసుకోవాలి. సారవంతమైన మట్టి, వర్మీ కంపోస్ట్ లేదా పశువుల ఎరువు అవసరం. పెద్ద పరిమాణంలో ఉన్న వెల్లుల్లి రెబ్బలు తీసుకోవాలి. ముందుగా ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేసి, దాని పైభాగం (మూత ఉండే వైపు) కత్తిరించాలి. బాటిల్ అడుగున, చుట్టూ చిన్న రంధ్రాలు చేయాలి. ఇది అదనపు నీరు బయటకు వెళ్లడానికి, వేర్లకు గాలి అందడానికి సహాయపడుతుంది. ఇప్పుడు బాటిల్‌లో మట్టి, కంపోస్ట్ మిశ్రమాన్ని బాటిల్‌లో నింపాలి. మట్టి మరీ గట్టిగా కాకుండా వదులుగా ఉండేలా చూసుకోవాలి. వెల్లుల్లి పాయ నుండి పెద్ద రెబ్బలను వేరు చేయాలి. మట్టి మరీ గట్టిగా కాకుండా వదులుగా ఉండేలా చూసుకోవాలి. వెల్లుల్లి పాయ నుండి పెద్ద రెబ్బలను వేరు చేయాలి. రెబ్బ మొన (్రాశీఅత్వస వఅస) పైకి ఉండేలా చూస్తూ, 1-2 సెంటీమీటర్ల లోతులో మట్టిలో నాటాలి. నాటిన తర్వాత కొద్దిగా నీటిని చిలకరించాలి. ఈ బాటిల్‌ను రోజుకు కనీసం 4-6 గంటల ఎండ తగిలే చోట (బాల్కనీ లేదా కిటికీ దగ్గర) ఉంచాలి. మట్టి ఎండిపోయినప్పుడు మాత్రమే నీరు పోయాలి. ఎక్కువ నీరు పోస్తే వెల్లుల్లి కుళ్ళిపోయే ప్రమాదం ఉంది. నాటిన కొన్ని వారాల్లోనే ఆకులు పెరుగుతాయి.

# రోజుకు ఒక కిలోమీటర్ నడిస్తే ఎన్ని క్యాలరీలు కరుగుతాయి నిపుణులు చెబుతున్న సింపుల్ లెక్క ఇదే!



బరువు తగ్గడానికి జిమ్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు. క్రమం తప్పకుండా నడిస్తే చాలు అని వైద్యులు చెబుతుంటారు. అయితే, మనలో చాలా మందికి ఒక సందేహం ఉంటుంది. నేను రోజుకు ఇంత దూరం నడుస్తున్నాను కదా, దీనివల్ల ఎన్ని క్యాలరీలు ఖర్చవుతున్నాయి? అని. దీనికి సంబంధించిన శాస్త్రీయ విశ్లేషణను ఇప్పుడు చూద్దాం. బరువు తగ్గాలనుకునే వారికి నడక అత్యంత సులభమైన వ్యాయామం. అయితే, ఒక కిలోమీటర్ నడిస్తే ఖచ్చితంగా ఎన్ని క్యాలరీలు కరుగుతాయనేది వ్యక్తి, బరువు, నడిచే వేగంపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఒక కిలోమీటర్ నడకలో ఖర్చయ్యే క్యాలరీలు మీ శరీర బరువుపై ఆధారపడి ఉంటాయి. నిపుణుల లెక్కల ప్రకారం.. ఒక కిలోమీటర్ నడిస్తే సగటున 62 నుండి 65 క్యాలరీలు ఖర్చవుతాయి. మీ బరువు ఎక్కువగా ఉంటే (ఉదాహరణకు 80-90 కిలోలు), అదే ఒక కిలోమీటర్ నడకకు మీరు 80 నుండి 90 క్యాలరీలు ఖర్చు చేసే అవకాశం ఉంది. దీనిని కిలోమీటర్ల కంటే అడుగులలో లెక్కిస్తే, సుమారు 1200 నుండి 1500 అడుగులు వేస్తే ఒక కిలోమీటర్ పూర్తవుతుంది. క్యాలరీలను ప్రభావితం చేసే అంశాలు కూడా ఉన్నాయి. మెల్లగా నడవడం కంటే వేగంగా (దీతీఱంఎ ఔశ్రీఎఱఅస్త్ర) నడవడం వల్ల గుండె వేగం పెరిగి ఎక్కువ క్యాలరీలు కరుగుతాయి. చదునైన రోడ్డుపై కంటే మెట్లు ఎక్కడం లేదా ఎత్తు పల్లాలు ఉన్న చోట నడవడం వల్ల శరీరంపై ఎక్కువ శ్రమ పడి క్యాలరీల వినియోగం పెరుగుతుంది. ప్రతి వ్యక్తి శరీర తత్వాన్ని బట్టి క్యాలరీలు ఖర్చయ్యే రేటు మారుతుంటుంది. ఎన్ని అడుగులు వేయాలి?: ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు కనీసం 10,000 అడుగులు (సుమారు 7-8 కిలోమీటర్లు) నడవడం లక్ష్యంగా పెట్టుకోవాలి. ఒకవేళ మీరు కేవలం బరువు తగ్గడానికే నడుస్తుంటే, ఆహార నియంత్రణతో పాటు కనీసం 45 నిమిషాల వేగవంతమైన నడక అవసరం. నడక అనేది కేవలం క్యాలరీలను కరిగించడమే కాకుండా, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. మీ ఫోన్‌లో స్టెప్ కౌంటర్ యాప్ పెట్టుకుని, రోజూ మీరు నడిచే దూరాన్ని గమనించడం వల్ల మీకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది.

## పలుకరించిన వర్షపుచినుకు పంటసాగుకు రైతన్నల శ్రీకారం



కొత్తపల్లి జూన్ 8 యువతరం న్యూస్ : మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం వర్షం కురవడంతో రైతున్నలు ఖరీఫ్ సీజన్ విత్త నసాగు లో నిమగ్నమయ్యారు. సోమవారం మండలం లో ని ఎదురుపాడు, కొక్కెరంచ నందికుంట, దుద్యాల గ్రామాల్లో రైతులు ప్రత్తి, మొక్క జొన్న విత్తనాలు నాటారు. రబీ సీజన్ ముగిసిన తర్వాత రైతులు పొలాలకు పశువుల ఎరువులు చల్లుకుని, దుక్కిదున్ని సాగుకు సిద్ధంచేశారు. వర్షం కురవడంతో విత్తనాలు నాటడం ప్రారంభించారు. ఈ సంవత్సరం మంచి వర్షాలు కురిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతన్నలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే వ్యవసాయ అధికారులు, ఎల్ఈఓ ప్రభావం వలన వర్షపాతం నమోదు , రసాయన ఎరువుల వాడకం తగ్గింపు రైతులకు తక్కువ పెట్టుబడితో దిగుబడులు ఎక్కువగా సాధించే పద్ధతులపై శాస్త్రీయ సూచనలు అందిస్తారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న వాతావరణ పరిస్థితులు, నీటి కొరత, భూమిలోని సారం తగ్గడం వంటి అవగాహన కల్పించారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



కొత్తపల్లి జూన్ 8 యువతరం న్యూస్ :వ్యక్తి అదృశంపై కేసు నమోదు అయినా సంఘటన సోమవారం మండల కేంద్రం కొత్తపల్లిలో చోటు చేసుకుంది. కొత్తపల్లి పోలీస్ లు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రం కొత్తపల్లి చెందిన కల్లూరు చిన్న నాగన్న (66) గత నెల 29వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు తన భార్య మల్లమ్మకు చెప్పి ఆత్మకూరు మండలం బైర్లూటి గ్రామ సమీపంలో ఉన్న అడవిలో ఇస్తరాకులు కోసుకొని వస్తానని చెప్పి టీవీఎస్ ఎక్సెల్ బండి ాూ39ఱ=1682 పై తన ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడని . మరుసటి రోజు 30వ తేదీ మధ్యాహ్నం బై డ్యూటీ గ్రామంలో భోజనం చేసి మరల విస్తరాకుల కోసం అడవికి వెళ్ళాడు. అడవిలో తప్పిపోయి ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదని తప్పిపోయిన వ్యక్తి కుమారుడు కల్లూరు శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనికొత్తపల్లి ఎస్ఐ ఆర్. జయ శేఖర్ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు ఆత్మకూర్ గ్రామీణ సీఐ 912110181, కొత్తపల్లి ఎస్సై 9121101185 నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరని కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ కోరారు

## మునగ సాగుతో.. రైతుకు అదనపు ఆదాయం



కొత్తపల్లి జూన్ 8 యువతరం న్యూస్ : మునగ పంట సాగు లో మునగ ఆకు ద్వారా రైతుకు అదనపు ఆదాయం పెంపొందించవచ్చని. డిపిఎం సురేష్ అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రం కొత్తపల్లి మహిళా సమైక్య కార్యాలయం నందు కోఆర్డినేటర్ పుల్లయ్య ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి దారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి మండలానికి కష్టం హైఫరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కష్టం హైపర్ సెంటర్ ద్వారా ట్రాక్టర్ ట్రాలీ రోటమీటర్ విత్తనం గొర్రు, డ్రోన్ వంటి పరికరాలు తక్కువ ధరలకు అందుతాయి అన్నారు. ఈ కష్టం హైపర్ సెంటర్ కు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బాలికల రక్షణ అందరి బాధ్యత




కొత్తపల్లి జూన్ 8 యువతరం న్యూస్: బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని కొత్తపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ దీప నాగవేణి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రం కొత్తపల్లి ప్రభుత్వ వైద్యశాల నందు బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాలు, మహిళలపై హింస, లింగ వివక్షపై అవగాహన కల్పించారు. బాలురు-బాలికల మధ్య సమాన హక్కులు, గౌరవం, పరస్పర అవగాహన గురించి వివరించడంతో పాటు మహిళలు, బాలికలపై వివక్ష హింసను నివారించడంలో బాలురు పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. బాల్యవివాహాలు బాలలపై దుర్వినియోగం వంటి సామాజిక సమస్యలపై చర్చించి సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో యువత బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# '8 వసంతాలు' మూవీ రివ్యూ




**నటీనటులు: అవంతిక సనిల్‌కుమార్- హను రెడ్డి- రవితేజ- కన్నా- సంజన తదితరులు**
**సంగీతం: హేషబ్ అబ్దుల్ వాహబ్**
**ఛాయాగ్రహణం: విశ్వనాథ్ రెడ్డి**
**నిర్మాతలు: నవీన్ యెర్నేని- యలమంచిలి రవిశంకర్**
**రచన- దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి**

షార్ట్ ఫిలింతో ఫీచర్ ఫిలిం స్థాయి ఫాలోయింగ్ సంపాదించడం అరుదు. 'మధురం' అనే లఘు చిత్రంతో అలాంటి పేరే సంపాదించాడు ఫణీంద్ర నర్సెట్టి. తర్వాత 'మను'తో అతను దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కానీ అది నిరాశపరిచింది. చాలా గ్యాప్ తీసుకుని ఇప్పుడు '8 వసంతాలు' అంటూ వచ్చాడు ఫణీంద్ర . ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.

## కథ :

శుద్ధి అయోధ్య (అనంతిక) ఆత్మభిమానం ఉన్న అమ్మాయి. తండ్రి చనిపోవడంతో ఓవైపు ఊటీలోని తమ టీ ఎస్టేట్లను చూసుకుంటూ.. మరోవైపు తన అభిరుచి మేరకు రచయితగా పుస్తకాలు రాస్తూ ఉంటుంది. మార్షల్ ఆర్ట్స్ లోనూ ఆమెకు మంచి ప్రావీణ్యం ఉంటుంది. ఊటీలో కరాటే- మార్షల్ ఆర్ట్స్ నేర్పించే స్కూల్ లో వరుణ్ (హను రెడ్డి) అందర్నీ ఓడిస్తుంటే.. శుద్ధి అయోధ్య అతణ్ని ఓడిస్తుంది. ఈ క్రమంలో వరుణ్.. శుద్ధి ప్రేమలో పడతాడు. కొన్నాళ్లకు ఆమె కూడా అతణ్ని ప్రేమిస్తుంది. కానీ శుద్ధి తన ప్రేమను వరుణ్ కు చెప్పేలోపే అతను ఆమెను వదిలేసి వెళ్ళిపోతాడు. అదే సమయంలో శుద్ధి ఎంతో అభిమానించే మార్షల్ ఆర్ట్స్ గురువు చనిపోతాడు. ఆ తర్వాత శుద్ధి ఏం చేసింది? వరుణ్ ఎందుకు వదిలేసి వెళ్ళిపోయాడు? శుద్ధి తన ప్రేమని ఎలా మర్చిపోయింది? గురువు కోసం ఏం చేసింది? శుద్ధి జీవితంలోకి ఇంకో ప్రేమ ఎవ్వుడు ఎలా వచ్చింది.. అన్నది మిగతా కథ.

## కథనం - విశ్లేషణ

: భావయుక్తమైన కవిత్వం చదివి మైమరిచిపోయి వేరే లోకంలో విహరిస్తారు కొంతమంది. కానీ ఆ రకమైన అభిరుచి లేని వాళ్లకు అదే కవిత్వాన్ని వినిపించే ప్రయత్నం చేస్తే నా వల్ల కాదు బాబోయ్ అని దండం పెట్టేస్తారు. కవిత్వం చదివి ఆస్వాదించినవాళ్లు గొప్పోళ్లు అయిపోరు. అది నచ్చని వాళ్లను టేస్ట్ లేదని విమర్శించనూజాలం. ఎవరి అభిరుచి వాళ్లది. ఈ స్పీడు యుగంలో పొయెట్రీ చదివి ఆస్వాదించేవాళ్లు తక్కువైపోయినా సరే.. యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి '8 వసంతాలు'తో విజువల్ పొయెట్రీ రాయడానికి ప్రయత్నించాడు. ఇక ప్రేమకథ అనగానే అబ్బాయి దృక్కోణం నుంచి చర్చించే కథలే ఎక్కువగా కనిపిస్తాయి. ఇక్కడ కూడా ఫణీంద్ర భిన్నమైన దారిలో నడిచాడు. అమ్మాయి జీవితంలో ప్రేమ దశలను చర్చించాడు. ఇది ఇంకో రకమైన రిస్క్. ఐతే ఫణీంద్ర చాలా సిన్సియర్ గా ఒక కన్విక్షన్ తోన్టే ఈ ప్రయత్నం చేశాడు కానీ.. రెండు గంటల పాటు ప్రేక్షకులను కుదురుగా కూర్చోబెట్టగలిగాడా అంటే మాత్రం ఔనని చెప్పలేం. ఇందులో కొన్ని బ్యూటిఫుల్ మూమెంట్స్ ఉన్నాయి. బలమైన భావోద్వేగాలు ఉన్నాయి. చాన్నాళ్ల పాటు గుర్తుండే సంభాషణలున్నాయి. లీడ్ యాక్టర్ పెర్ఫామెన్స్ అయితే కట్టిపడేస్తుంది. విజువల్స్.. మ్యూజిక్ స్టాండౌట్ గా నిలుస్తాయి. ఇన్నీ ఉన్నా కథనం మాత్రం అనుకున్నంతగా రక్తి కట్టలేదు. పెద్దగా మలుపుల్లేని కథ.. ఒక దశ దాటాక మరీ నెమ్మదించే కథనం.. '8 వసంతాలు'కు ప్రతిబంధకాలుగా మారాయి. ముందే అన్నట్లు ఒక వర్గం ఈ విజువల్ పొయెట్రీని ఆస్వాదించే అవకాశముంది. కానీ అందరినీ ఇది మెప్పిస్తుందా అంటే మాత్రం సందేహమే.'8 వసంతాలు' ట్రైలర్ చూస్తేనే ఇది ఎలాంటి కథ.. దీని కథనం ఎలా సాగుతుంది అనే విషయంలో ఒక అంచనా వచ్చేస్తుంది. దానికి ప్రిపేరై థియేటర్లో కూర్చుంటే చక్కటి ఆరంభంతో మెప్పిస్తాడు ఫణీంద్ర. ఒక అమ్మాయి జీవితంలో ప్రేమ సహా వివిధ దశలను లోతుగా చర్చించే ప్రయత్నం చేశాడతను. ఒక రకంగా చెప్పాలంటే 'నా ఆటోగ్రాఫ్' సినిమాను అమ్మాయి కోణంలో చూస్తున్న భావన కలుగుతుంది ఈ సినిమా చూస్తుంటే. కానీ దీని కథన శైలి మాత్రం వేరు. పొయెటిక్ స్టైల్ నరేషన్.. లోతైన సంభాషణలతో ఇది కొంచెం భిన్నమైన దారిలో నడుస్తుంది. ఆసక్తికరంగా సాగే లీడ్ క్యారెక్టర్.. అవంతిక పెర్ఫామెన్స్.. కంటికి ఇంపైన సన్నివేశాలు.. సోల్ ఫుల్ మ్యూజిక్ తో.. ఒక దశ వరకు '8 వసంతాలు' బాగానే ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తుంది. ట్రైలర్ చూసి సినిమా నుంచి ఏం ఆశిస్తామో అది అందిస్తాడు ఫణీంద్ర."మగాడి ప్రేమకు సాక్ష్యాలుగా పాలరాతి సౌధాలు.. భాగ్యనగరాలు ఉన్నాయి. ఆడదాని ప్రేమకు ఏమున్నాయి. మనసులోనే సమాధి చేసుకున్న జ్ఞాపకాలు తప్ప" అంటూ ట్రైలర్లో వినిపించిన డైలాగ్ తో ఈ సినిమాను సింప్లిఫై చెప్పొచ్చు. అమ్మాయిని మైమరిచిపోయేలా చేసే తొలి ప్రేమ.. తర్వాత అది చేసే గాయం.. తన వ్యక్తిగత జీవితంలో ఇతర ఒడుదొడుకులు.. ఈ గాయాలన్నింటినీ మాన్పించే మరో ప్రేమ.. ఇలా ఒక అమ్మాయి జీవితంలో 8 సంవత్సరాల్లో జరిగే పరిణామాలను దర్శకుడు చర్చించాడు. ఐతే ఒక దశ వరకు ఈ పరిణామాలు ఆసక్తికరంగా అనిపిస్తాయి. ఎప్పుడైనా సరే ప్రేమ సన్నివేశాలు ఆహ్లాదకరంగా అనిపిస్తాయి. కానీ బ్రేకప్.. ఎడబాటు.. ఈ కోణంలో కథ నడిచినపుడు ప్రేక్షకుల ఆసక్తిని నిలిపి ఉంచడం సవాలే. ఫణీంద్ర ఇక్కడే తడబడ్డాడు. తొలి ప్రేమ కథ ఉన్నంత ఆసక్తికరంగా రెండో కథ అనిపించదు. కథానాయిక జీవితంలో జరిగే ఇతర పరిణామాలు కూడా అనాసక్తికరంగా అనిపిస్తాయి. ద్వితీయార్థంలో చెప్పడానికి పెద్దగా కథ లేకపోయింది. కథనం కూడా మరీ నెమ్మదించి విసుగు పుట్టిస్తుంది. సన్నివేశంలో ఏదో ఒక ప్రత్యేకత ఉన్నపుడే.. డైలాగులు కూడా ఎలివేట్ అవుతాయి. కానీ ద్వితీయార్థంలో ప్రేక్షకుల అటెన్షన్ ను రాబట్టే సన్నివేశాలే కరవైపోయాయి. కేవలం అందమైన విజువల్స్.. డైలాగ్స్ ఎంతని సినిమాను డ్రైవ్ చేస్తాయి? కథ ముందుకు కదలక స్టక్ అయిపోయిన ఫీలింగ్ కలుగుతుంది. కథనం డెడ్ స్లో అయిపోవడంతో ఒక దశ దాటాక '8 వసంతాలు' ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతుంది. కాకపోతే క్లైమాక్సుతో మళ్లీ సినిమాకు కొంచెం జీవం వస్తుంది. అక్కడొచ్చే మలుపులు ప్రేక్షకులను తట్టి లేపుతాయి. ముగింపు సన్నివేశాలు మంచి ఫీల్ ఇస్తాయి. కానీ అప్పటి వరకు కుదురుగా కూర్చోవడం మాత్రం కష్టమే. ముందే అన్నట్లు '8 వసంతాలు' ఎలాంటి సినిమా అన్నది ట్రైలర్ చూసినపుడే ఒక అంచనా వచ్చేస్తుంది. ఆ అంచనా మేరకు ఆస్వాదించగల అభిరుచి ఉన్న వాళ్లు ఒకసారి ట్రై చేయొచ్చు.

## నటీనటులు:

ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ అవంతిక సనిల్ కుమార్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు. ఒక కొత్తమ్మాయి ఇంత ప్రభావవంతంగా ఒక పాత్రను పోషించడం అరుదు. సినిమా మొత్తాన్ని భుజాల మీద నడిపించాల్సిన పాత్రలో అవంతిక అద్భుతంగా చేసింది. దర్శకుడు తీసుకున్న సాహసోపేత నిర్ణయానికి న్యాయం చేసింది. ఇటు అందంతో ఆకట్టుకుంటూ.. అటు అభినయంతో కట్టిపడేసింది. ఎక్కువగా క్లోజప్స్ ఉన్న సన్నివేశాల్లో ఆమె భావోద్వేగాలను పలిచించిన తీరు మెప్పిస్తుంది. హను రెడ్డి ప్రేమికుడి పాత్రలో.. తన తల్లిదండ్రుల కల కోసం బాధపడే పాత్రలో ఆకట్టుకున్నాడు. తన లుక్.. స్క్రీన్ ప్రెజెన్స్ బాగున్నాయి. పాత్రకు తగ్గట్లుగా నటించాడు. రవితేజ నెమ్మదస్తుడైన తెలుగు రచయితగా జస్ట్ ఓకే అనిపించాడు. హీరోయిన్ స్నేహితుడి పాత్రలో కన్నా మెప్పించాడు. అవంతిక తల్లి పాత్రలో నటించిన ఆర్టిస్ట్ ఓకే. కానీ గురువు పాత్రలో నటించిన వ్యక్తి మాత్రం ఆ క్యారెక్టర్ కు కుదరలేదనిపిస్తుంది. మిగతా ఆర్టిస్టులు మామూలే.

## సాంకేతిక వర్గం:

'8 వసంతాలు' సాంకేతికంగా ఉన్నతంగా అనిపిస్తుంది. అన్ని టెక్నికల్ డిపార్ట్మెంట్స్ తమ ప్రతిభను చాటాయి. ముఖ్యంగా విశ్వనాథ్ రెడ్డి ఛాయాగ్రహణం విజువల్ పొయెట్రీలా అనిపిస్తుంది. దర్శకుడి అభిరుచికి తగ్గట్లు.. అతను ప్రతి సన్నివేశాన్ని అందంగా తీర్చిదిద్దాడు. విజువల్స్ ప్రతి సీన్లో ఆకట్టుకుంటాయి. సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ కూడా సినిమాకు తన వైపు నుంచి ఇవ్వాల్సిందంతా ఇచ్చాడు. నేపథ్య సంగీతం సినిమాకు ప్రాణం పోసింది. పాటలు కూడా ఓకే. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ ఫణీంద్ర నర్సెట్టి.. తన కలం బలాన్ని మాటల్లో బాగానే చూపించాడు. "పేగు పంచి ప్రాణం పోయగలిగిన వాళ్లం చితి ముట్టించి మోక్షం ఇప్పించలేమా?".. "మనం ఇక్కడికి ఉండటానికి వచ్చాం ఉండిపోవడానికి కాదు".. "పిలల్లు తల్లితండ్రుల సుఖాలే కాదు కలలు కూడా పంచుకోవాలి".. "అనాథ అంటే అమ్మానాన్న లేనోడు కాదు ఆశయం లేనోడు".. "ప్రేమ జీవితంలో ఒక దశ మాత్రమే అదే దిశ కాదు".. ఇలా స్ట్రైకింగ్ గా అనిపించే లోతైన డైలాగులు చాలానే సినిమాలో ఉన్నాయి. ఒక అమ్మాయి జీవితంలోని ప్రేమ దశల మీద ఓ కథ రాసి డైరెక్ట్ చేయాలనుకోవడం సాహసమే. అందుకే ఇది ఎప్పుడూ చూసే సినిమాల్లా అనిపించదు. ఐతే డైలాగుల్లో ఉన్నంత లోతు.. ఈ కథలో కొరవడినట్లు కనిపిస్తుంది. ఈ కథలను నెమ్మదిగానే చెప్పాలి కానీ.. కథలో పెద్దగా మలుపులు లేకపోవడం.. డైలాగుల మీదే ఎక్కువ ఆధారపడడంతో స్క్రీన్ ప్లే అంత ఎంగేజింగ్ గా అనిపించదు. రచయితగా.. దర్శకుడిగా తన ముద్రను చూపించినా.. మొత్తంగా ఇంకా మెరుగైన పనితనాన్ని ఆశిస్తారు ప్రేక్షకులు.

**చివరగా: 8 వసంతాలు.. కవితాత్మక కథ**

**రేటింగ్- 2.25/5**

# మహేష్ బాబు రివ్యూ :
# ఆ సినిమా నవ్విస్తూ, ఏడిపించింది



బాలీవుడ్ సూపర్ స్టార్ ఆమీర్ ఖాన్ తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ సూపర్ స్టార్ ఆమీర్ ఖాన్ తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రివ్యూవర్స్ నుంచి మిశ్రమ స్పందన దక్కించుకున్న ఈ సినిమాకు కమర్షియల్‌గా డీసెంట్ ఓపెనింగ్స్ దక్కినట్లు సమాచారం అందుతోంది. మెల్ల మెల్లగా ఈ సినిమా ప్రేక్షకులకు ఎక్కుతుందని, తప్పకుండా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద లాంగ్ రన్‌లో సాలిడ్ కలెక్షన్స్‌ను రాబడుతుంది అనే విశ్వాసంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆమీర్ ఖాన్ చేసిన ఈ ప్రయత్నంను పలువురు స్టార్స్ అభినందిస్తున్నారు. సమాజంలో ఉన్న ఒక వర్గం పిల్లల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. వారికి దక్కాల్సిన ప్రేమ, చదువు వారికి దక్కడం లేదు. అలాంటి వారి నేపథ్యంలో ఈ సినిమాను ఆమీర్ ఖాన్ చేయడం జరిగింది. ఈ కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీలో ఆమీర్ ఖాన్‌కు జోడీగా జెనీలియా నటించిన విషయం తెల్సిందే. సినిమాకు ఆర్ ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించారు. ఆమీర్ ఖాన్ స్వయంగా ఈ సినిమాను నిర్మించిన నేపథ్యంలో అంచనాలు భారీగా పెరిగాయి. అందుకు తగ్గట్లుగానే సినిమా ఉందనే టాక్ వచ్చింది. దశాబ్ద కాలంగా ఆమీర్ ఖాన్ కమర్షియల్ హిట్ అందుకోలేక పోయాడు. ఈ సినిమాతో ఆ లోటు తీరుతుందని ఆమీర్ ఖాన్ ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూశారు. సినిమాకు వస్తున్న రిపోర్ట్స్ విషయంలో ఆమీర్ ఖాన్ సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన సన్నిహితులు సోషల్ మీడియాలో ఆ విషయాన్ని గురించి పోస్ట్ చేస్తూ తమ సంతోషాన్ని పంచుకుంటున్నారు. తాజాగా ఈ సినిమాపై టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు స్పందించారు. ఇలాంటి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలకు మహేష్ బాబు మద్దతు ఖచ్చితంగా ఉంటుంది. ఆ విషయం మరోసారి నిరూపితం అయ్యింది. ఆయన ఈ సినిమాను జనాల్లోకి తీసుకు వెళ్లడం కోసం, ఇలాంటి మంచి కంటెంట్‌ను జనాలు చూడాలి అనే ఉద్దేశంతో సినిమాకు రివ్యూ ఇచ్చారు. సినిమాకు ఆయన ఇచ్చిన రివ్యూ తెలుగు మీడియాలో బాగా పబ్లిసిటీ అయ్యి, సినిమాకు భారీగా పబ్లిసిటీ తెచ్చి పెట్టడం ఖాయం. దాంతో సినిమాకు మంచి వసూళ్లు నమోదు అవుతాయి అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మహేష్ బాబు చాలా అరుదుగా మాత్రమే తాను చూసిన సినిమాల గురించి సోషల్ మీడియాలో స్పందిస్తూ ఉంటాడు. ఈ సినిమా గురించి ఆయన స్పందిస్తూ... సితారే జమీన్ పర్ సినిమా అద్భుతంగా ఉంది. ఆమీర్ ఖాన్ గారి గత క్లాసిక్ సినిమాల తరహాలోనే ఈ సినిమా కూడా చక్కగా ఉంది. ఆయన గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమా మిమ్ములను కచ్చితంగా ఆకట్టుకుంటుంది. మిమ్ములను ఈ సినిమా నవ్వించడంతో పాటు ఏడిపిస్తుంది. అంతే కాకుండా మీకు తెలియకుండానే చప్పట్లు కొట్టిస్తుంది. అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా సినిమా ఉంటుందని అన్నట్లుగా మహేష్ బాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మహేష్ బాబు ట్వీట్ కచ్చితంగా సినిమాకు అదనపు రెవిన్యూ తీసుకు వస్తుందని అంతా భావిస్తున్నారు. మహేష్ బాబు ఈ సినిమాను సమర్ధించడం, రివ్యూ ఇవ్వడంపై అంతా కూడా అభినందనలు తెలియజేస్తున్నారు.

# హీరో, హీరోయిన్‌ల పారితోషికం
# వ్యత్యాసం.. కీర్తి సురేష్ కామెంట్స్!



సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా ప్రతి చోట ఆడవారి కంటే మగవారికి పారితోషికం/జీతం ఎక్కువగా ఉంటుంది. అన్ని చోట్ల ఆడవారు చేసే పనికి పారితోషికం అనేది తక్కువగానే ఉంటుంది. మగవారితో సమానంగా పని చేస్తున్నప్పటికీ తమకు అన్యాయం జరుగుతుందని మొదటి నుంచి ఆడవారు కొందరు ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఇక సినిమా ఇండస్ట్రీలో హాలీవుడ్ నుంచి మొదలుకుని అన్ని భాషల సినిమా ఇండస్ట్రీలో కూడా హీరోలదే ఆదిపత్యం అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోలకు కోటాను కోట్ల పారితోషికం అందుతూ ఉంటే, హీరోయిన్స్ మాత్రం అందులో పది నుంచి ఇరవై శాతం పారితోషికం మాత్రమే అందుకోవడం ప్రతి భాష ఇండస్ట్రీలోనూ జరుగుతుంది.ఇటీవల సమంత తన సినిమా శుభం ప్రమోషన్‌లో భాగంగా ఆసక్తికర కామెంట్స్ చేసింది. తాము నిర్మించిన శుభం సినిమా లో నటించిన ప్రతి ఒక్కరికి సమాన వేతనం ఇచ్చినట్లు పేర్కొంది. ఆడ, మగ అనే తేడా లేకుండా నటీ నటులు, సాంకేతిక నిపుణులకు పారితోషికాలు ఇచ్చినట్లు పేర్కొంది. ఇండస్ట్రీలో ఉన్న ఈ వ్యత్యాసంను తగ్గించాల్సిన అవసరం ఉందని, హీరోయిన్స్‌కు వారి కష్టంకు తగ్గట్లుగా పారితోషికం ఇవ్వాల్సిందే అన్నట్లుగా సమంత అభిప్రాయం వ్యక్తం చేసింది. సమంత చేసిన ఆ వ్యాఖ్యల తర్వాత సోషల్ మీడియాలో ప్రముఖంగా చర్చ మొదలు అయింది. చాలా మంది హీరోయిన్స్ ఈ విషయం గురించి స్పందించారు, కొందరు ఇంటర్వ్యూల్లో ఈ విషయం గురించి స్పందిస్తున్నారు.తాజాగా మహానటి ఫేం కీర్తి సురేష్ సైతం ఈ విషయం గురించి స్పందించింది. ఇన్నాళ్లు సమాన వేతనం గురించి మౌనంగా ఉంటూ వచ్చిన కీర్తి సురేష్ తన వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా మాట్లాడుతూ.. హీరోల స్థాయిలో హీరోయిన్స్‌కి కూడా ప్రేక్షకులను థియేటర్‌కి రప్పించే సామర్థ్యం ఉంటే, వారికి ఆ క్రేజ్, సత్తా ఉంటే కచ్చితంగా హీరోల స్థాయిలో పారితోషికం ఇచ్చి తీరాల్సిందే అంటూ కీర్తి సురేష్ చెప్పుకొచ్చింది. హీరోయిన్స్‌ల్లో చాలా మంది ప్రేక్షకులను థియేటర్స్‌కి రప్పించగల సామర్థ్యంను కలిగి ఉన్నారు. కానీ వారు కూడా పారితోషికం చాలా తక్కువ తీసుకుంటున్నారు. వందల కోట్ల పారితోషికం తీసుకుంటున్న హీరోలు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ఉన్నారు.హీరోయిన్స్ మాత్రం కనీసం 10 కోట్ల పారితోషికం అందుకునే పరిస్థితి లేదు. ఇండియన్ సినిమా ఇండస్ట్రీ మొత్తం మీద రూ.10 కోట్లు, అంతకు మించి పారితోషికం తీసుకునే హీరోయిన్స్ కనీసం 10 మంది కూడా ఉండరు అనడంలో అతిశయోక్తి లేదు. చిన్న హీరోలు, కొత్తగా ఎంట్రీ ఇచ్చిన హీరోలు సైతం ఒకటి రెండు హిట్స్ పడగానే రూ.10 నుంచి పాతిక కోట్ల పారితోషికం తీసుకుంటూ ఉన్నారు. కానీ హీరోయిన్స్ మాత్రం వందల కోట్ల వసూళ్లు సాధించినా కూడా ఫలితం మాత్రం అంతంత మాత్రమే. కీర్తి సురేష్ ఈ సినిమా గురించి ప్రముఖంగా చర్చ జరుగుతున్న సమయంలో కీర్తి సురేష్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇలా చాలా కాలంగా చర్చ జరుగుతున్నప్పటికీ నిర్మాతలు మాత్రం హీరోయిన్స్‌కు వారి స్థాయిలో పారితోషికం మాత్రం ఇవ్వడం లేదు.

# ట్రైలర్ రిలీజ్.. కొడుక్కి మెగాస్టార్ ఆశీస్సులు



బాలీవుడ్ మెగాస్టార్ అమితాబచ్చన్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. ఆయన ఎక్స్ ద్వారా ఎన్నో విషయాలను పంచుకుంటూ ఉంటారు. తన బ్లాగ్ ద్వారా అభిప్రాయాలను షేర్ చేసుకుంటూ ఉంటారు. తాజాగా అమితాబచ్చన్ 'కాళీధర్ లాపాట' అనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇండస్ట్రీలో పెద్ద కావడంతో తమ సినిమాల యొక్క ట్రైలర్‌లను, టీజర్‌లను అమితాబ్ చేతుల మీదుగా విడుదల చేయించాలని అంతా కోరుకుంటారు. ఆయన మాత్రం అరుదుగా తన ఎక్స్ ద్వారా సినిమాల టీజర్‌లు, ట్రైలర్‌లను తీసుకు వస్తాడు. తాజాగా ఆయన తీసుకు వచ్చిన కాళీధర్ లాపాట గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ సినిమా ఒక మంచి మెసేజ్ ఓరియంటెడ్ మూవీగా తెలుస్తోంది.కాళీధర్ లాపాట సినిమా మధుమిత దర్శకత్వంలో రూపొందింది. ఈ సినిమాలో జూనియర్ బచ్చన్ అభిషేక్ బచ్చన్ కీలక పాత్రలో నటించడం జరిగింది. అమితాబ్ బచ్చన్ స్థాయి స్టార్‌డంను దక్కించుకోవడంలో అభిషేక్ బచ్చన్ విఫలం అయ్యాడు. అయితే తనకు ఉన్న ఇమేజ్‌తో హీరోగానే కాకుండా నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలతో పాటు, అన్ని రకాల పాత్రలను చేయడం ద్వారా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, గౌరవం దక్కించుకోవడంలో సఫలం అయ్యారు. తాజాగా ఈయన కాళీధర్ లాపాట సినిమాలో నటించడం ద్వారా నటుడిగా మరో మూడు నాలుగు మెట్లు ఎక్కడం మాత్రమే కాకుండా కచ్చితంగా భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని పాత్రలు ఆయన చేసే అవకాశాలు దక్కించుకుంటాడు.తాజాగా సోషల్ మీడియా ద్వారా బిగ్ బి మెగాస్టార్ అమితాబచ్చన్ కాళీధర్ లాపాట సినిమా యొక్క ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆ ట్రైలర్‌కు మంచి స్పందన దక్కింది. ట్రైలర్‌లో ఉన్న కంటెంట్ చూస్తూ ఉంటే ఇది ఒక మంచి ఆర్ట్ మూవీ అనిపిస్తుంది. అభిషేక్ బచ్చన్ అమాయకుడైన వ్యక్తి పాత్రలో కనిపించాడు. అతడికి చిన్న పిల్లాడు స్నేహితుడు. ఆ స్నేహితుడితో అభిషేక్ బచ్చన్ ఎలా మారుతాడు, ఇంతకు అభిషేక్ బచ్చన్ ఎవరు అనేది ఈ సినిమా కథాంశంగా కొనసాగుతుందని ట్రైలర్‌ను చూస్తూ ఉంటే అనిపిస్తుంది. ఇది ఒక మంచి కంటెంట్ ఓరియంట్ మూవీగా నిలవడం ఖాయం అని అంతా నమ్ముతున్నారు. డైరెక్ట్ ఓటీటీ స్ట్రీమింగ్ కాబోతున్న ఈ సినిమా గురించి అమితాబ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కాళీధర్ ట్రైలర్‌ను షేర్ చేస్తూ అమితాబ్ బచ్చన్ ఎక్స్ ద్వారా... అభిషేక్.. విభిన్నమైన పాత్రలు, సినిమాలు ఎంచుకుని వాటిలో మునిగిపోయి విజయం సాధించగల మీ సామర్థ్యం.. చాలా అరుదైన లక్షణం.. ప్రేమ, ఆశీస్సులు.. మీకు నా ప్రార్ధనలు అంటూ ట్వీట్ చేశారు. అభిషేక్ బచ్చన్ రెగ్యులర్‌గా సినిమాలు చేస్తూనే ఉంటారు. కానీ ఈ సినిమా ట్రైలర్ నచ్చి అమితాబ్ బచ్చన్ స్వయంగా ఆశీస్సులు అందించేందుకు గాను ముందుకు వచ్చారని తెలుస్తోంది. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ జీ5 జులై 4న స్ట్రీమింగ్ చేయబోతుంది. ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేయాలని భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల డైరెక్ట్ ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధం చేశారు. ఈ సినిమాతో అభిషేక్ బచ్చన్ నటుడిగా మంచి పేరు దక్కించుకుంటాడని చిత్ర యూనిట్ సభ్యులు బలంగా చెబుతున్నారు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.